


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 08-10-2020 | VIJAYABHANU DAILY ✶ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 26 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# అవినీతికి తావునివ్వొద్దు

## ఉపాధి కోరుతున్న మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభివృద్ధి చెందాలి

### క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం



అమరావతి : స్వయం ఉపాధి కల్పనలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వైఎస్సార్ చేయూత పథకంలో లబ్ధిదారులకు ఇచ్చే ఆవులు, గేదెల కొనుగోలులో నిపుణుల అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఏ ఆవు లేదా గేదె కొనవచ్చు అన్నది మాత్రమే సూచించాలని తుది నిర్ణయం వారికే వదిలేయాలన్నారు. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాల అమలుపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాట్లాడుతూ.. వైఎస్సార్ చేయూత పథకంలో మహిళలకు ఉపాధి కల్పనపై పెద్ద కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నందున ఎక్కడా లోపం లేకుండా చూసుకోవాలని సూచించారు.

ఉపాధి కోరుతున్న మహిళలు నిజంగా ఈ అవకాశాన్ని వినియోగించుకుని అభివృద్ధి చెందాలని ఆశించారు. దీనిపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలనని ఆదేశించారు. కిరాణా షాపుల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా, ఎక్కడైనా, ఎవరైనా లంచం అడిగినా, వెంటనే ఫోన్ చేసేందుకు వారికి ఒక నెంబరు ఇవ్వాలన్నారు. ఆ నెంబర్‌ను షాపు వద్ద ప్రదర్శించాలని తెలిపారు. వ్యవస్థలో ఎక్కడా అవినీతికి తావు లేకుండా చూడాలని, లేకపోతే విశ్వాసం కోల్పోతామని హెచ్చరించారు. లబ్దిదారుడికి ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం రాకుండా చూడాలని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటవుతున్న షాపులకు ఒక బ్రాండింగ్ తీసుకురావాలని, వాటికి తగిన ప్రాచుర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. చదవండి: మహిళల ఆధ్వర్యంలో పాల సేకరణ కేంద్రాలు

**అవినీతికి తావునివ్వొద్దు**

వైఎస్సార్ చేయూత పథకంలో లబ్ధిదారులు ఆవు, గేదె ఏది తీసుకున్నా నాణ్యత ఉండేలా చూసుకోవాలని, ప్రభుత్వం తరపున వెటర్నరీ వైద్యుడి ద్వారా ఆ భరోసా కల్పించాలని సూచించారు. అన్ని విధాలుగా పరీక్షించిన తర్వాతే వారు ఏ ఆవు లేదా గేదె తీసుకోవాలో సూచించాలని, దీని కోసం ఎస్ఓపీ

తరువాయి 2లో..

## సోషల్ మీడియాలో జరుగుతున్న

# ప్రచారం అవాస్తవం

### గీతం గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

### గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ




సాగర్‌నగర్ : గీతంతో సహ దేశవ్యాప్తంగా 123 కాలేజీలకు యూజిసి ఇచ్చిన యూనివర్సిటీ హెూదాను రద్దుచేసినట్టు సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవమని గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు. గీతం డీమ్ విశ్వవిద్యాలయం పై సోషల్ మీడియాలో తప్పుడు, నిరాధార, సత్యదూర కథనాలను ప్రసారం చేస్తున్న వారిని గుర్తించి శిక్షించాలని విజ్ఞప్తి చేస్తూ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశామని ఆయన వెల్లడించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తప్పుడు కథనాలని పలువురు యధాతధంగా ఇతరులతో పంచుకోవడం వల్ల అది గీతం ప్రతిష్ఠ, గౌరవాలకు భంగం కలిగించడంతో పాటు పలువురు విద్యార్థులు, వారి తల్లి దండ్రులను అయోమయానికి గురిచేస్తోందని పేర్కొన్నారు.

దీనిపై తక్షణమే సమగ్ర దర్యాప్తు జరిపి, దురుద్దేశ పూరితంగా తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, ఐపిసి1860, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ప్రకారం శిక్షించాలని విజ్ఞప్తి చేశామన్నారు. సోషల్ మీడియాలో అనవసర, తప్పుడు కథనాలను ప్రచురించకుండా, గీతం ప్రతిష్ఠను భంగపరచకుండా చూడాలని పోలీసులను కోరినట్లు ఆయన తెలిపారు. దేశంలోని డీమ్డ్ విశ్వవిద్యాలయాలు తమ పేరు చివరన యూనివర్సిటీ అని వినియోగించేవి. దీనిపై గౌరవ సుప్రింకోర్టు చేసిన

తరువాయి 2లో..

## మధ్యవర్తుల ప్రమేయం లేని

# వ్యవస్థను తెస్తున్నాం

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



విజయవాడ : కొత్త వ్యవసాయ చట్టాల వల్ల రైతులకు ఎలాంటి నష్టం ఉండదని, మధ్యవర్తుల ప్రమేయం లేని వ్యవస్థను తీసుకువస్తున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. ఏపీ పర్యటనలో భాగంగా మంత్రి విజయవాడలో మీడియాతో మాట్లాడారు. సంస్కరణలు అనేవి కొత్తగా వచ్చినవి కాదన్నారు. కార్మిక చట్టంలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నట్లు తెలిపారు. కరోనాపై పోరాటం చేస్తూనే సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. రైతులు ఇకపై తమ ఉత్పత్తులు ఎక్కడైనా అమ్ముకోవచ్చని వెల్లడిం చారు. కొత్త వ్యవసాయ చట్టాల వల్ల రైతులు సంతోషంగా ఉంటార న్నారు. వివిధ చోట్ల పన్నులు కట్టే బాధ రైతులకు తప్పుతుం దన్నారు.

ప్రస్తుతం మార్కెట్ యార్డులు, మధ్యవర్తులకు పన్నులు కట్టాల్సి వస్తుందని మంత్రి.. కొత్త వ్యవసాయ చట్టాల ద్వారా ఎవరికీ పన్ను కట్టాల్సిన అవసరం లేదని తెలిపారు.

రైతుకు వస్తున్న ఆదాయంలో 8 శాతం వరకు పన్నులే కట్టాల్సి వస్తుందన్నారు. గతంలో వరి, గోదుమలకే కనీస మద్దతు ధరలు ఇచ్చారని, బీజేపీ ప్రభుత్వం 22 పంటలకు కనీస మద్దతు ధరలు ఇస్తున్నట్లు చెప్పారు. గతంలో కూరగాయలు పండించే రైతులకు గిట్టుబాటు ధరలు దక్కక రహదారిపైనే వదిలివెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని ఆహార ఉత్పత్తుల రంగానికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏడాది చివరికి వ్యాక్సిన్

### ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చీఫ్ టెడ్రోస్ అధనామ్

జెనీవా : కరోనా వ్యాక్సిన్‌పై ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్‌వో) చీఫ్ టెడ్రోస్ అధనామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది చివరి నాటికి టీకా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ దిశగా ఆశలు రేకెత్తుతున్నాయన్నారు. యావత్తు ప్రపంచం వ్యాక్సిన్ కోసం వేచిచూస్తోందని తెలిపారు. ఒక్కసారి టీకా అందుబాటులోకి రాగానే వాటి పంపిణీ కోసం అన్ని దేశాలు పరస్పరం సహకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా దేశాధినేతల హామీ ఈ తరుణంలో అత్యవసరమని అభిప్రాయపడ్డారు. వ్యాక్సిన్ అభివృద్ధి, పంపిణీలో సహకారం కోసం ప్రపంచ దేశాలు కోవాక్స్ పేరిట కూటమి కట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ కూటమి ఆధ్వర్యంలో తొమ్మిది వ్యాక్సిన్లు అభివృద్ధిలో దశలో ఉన్నాయి. వీటిలో ముఖ్యంగా ఫైజర్ కంపెనీ తయారు చేస్తున్న టీకాపైనే అందరి ఆశలు ఉన్నాయి.



# ఏపీలో హమాలీల ఛార్జీలు పెంపు

### పౌర సరఫరాల శాఖ ఎక్స్అఫీషియో కార్యదర్శి కోన శశిధర్

అమరావతి : హమాలీలకు చెల్లించే చార్జీలను పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా మండల స్థాయి స్టాకు (ఎంఎల్ఎస్) పాయింట్ల నుండి రేషన్ షాపులకు సరుకులను తరలించేందుకు (లోడింగ్, అన్‌లోడింగ్ కింద) హమాలీలకు చెల్లించే చార్జీలను క్వింటాల్‌కు రూ.19 నుండి 22లకు పెంచుతూ పౌరసరఫరాల శాఖ ఎక్స్ అఫీషియో కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. పెంచిన చార్జీలు ఈ ఏడాది జనవరి నుండి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. దీని వల్ల ప్రభుత్వంపై ఏటా రూ.9.09 కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు.

**మార్కెట్‌లో డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ**

అమరావతి: ఇంజనీరింగ్ పూర్తి చేసిన, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులకు మార్కెట్‌లో

తరువాయి 2లో..




## రసాయనశాస్త్రంలో ఇద్దరికి నోబెల్..

స్టాక్‌హెూం: రసాయన శాస్త్రంలో విశేష సేవలు అందించినందుకు గానూ ఈ ఏడాది ఇద్దరు వ్యక్తులకు నోబెల్ బహుమతి వరించింది. ఇమ్మాన్యూయెల్ చార్పెంటీర్, జెన్నీఫర్ ఏ డౌడ్నా సంయుక్తంగా నోబెల్ పురస్కారానికి ఎంపికయ్యారు. 'జీనోమ్ ఎడిటింగ్' విధానంలో వారు చేసిన పరిశోధనలకు గానూ నోబెల్ పురస్కారం ప్రకటించారు. కాగా ఈ ఇద్దరిలో ఇమ్మాన్యూయెల్ ఫ్రాన్స్, జెన్నీఫర్ అమెరికాకు చెందినవారు.

'వీరి పరిశోధనల ద్వారా మొక్కలు, జంతువుల డీఎన్ఏను మార్పు చేయడంపై కీలక అంశాలను వెల్లడించారు. అంతేకాకుండా ఈ సాంకేతికత జీవశాస్త్రాలపై విప్లవాత్మక ప్రభావాన్ని చూపిస్తుంది. క్యాన్సర్ చికిత్సలకు దోహదం చేస్తుంది. వారసత్వంగా సంక్రమించే వ్యాధులను దూరం చేయాలనే కలను సాకారం చేస్తుంది' అని నోబెల్ కమిటీ వెల్లడించింది.

ఇప్పటికే మంగళవారం భౌతిక శాస్త్రంలో విశేష కృషి చేసిన ముగ్గురికి నోబెల్ పురస్కారాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. విశ్వంలోని అత్యంత అరుదైన అంశమైన కృష్ణబిలంపై పరిశోధనలకు గానూ శాస్త్రవేత్తలు రోజర్ పెన్రోస్, రిన్‌హార్డ్ గెంజెల్, ఆండ్రియా గెజ్‌లకు నోబెల్ పురస్కారం ప్రకటించారు.

# 42.43 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

### వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

అమరావతి: జగనన్న విద్యాకానుక పథకాన్ని నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృష్ణా జిల్లా పునాదిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్విటర్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారు.

'జగనన్న విద్యాకానుక పథకం ద్వారా 42.34 లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందనున్నారు. కొత్త సిలబస్‌తో కూడిన పుస్తకాలు, 3 జతల యూనిఫాం, ఒక జత బూట్లు, 2 జతల సాక్స్, బెల్ట్, నోట్‌బుక్‌లు, స్కూల్‌బ్యాగ్ ఇలా వివిధ రకాల వస్తువులని అందిస్తున్నాము. మొదటి తరగతి నుంచి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా మరో హామీ అమలుకు శ్రీకారం చుట్టారు' అని విజయసాయి రెడ్డి ట్వీట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 42,34,322 మంది




విద్యార్థులకు దాదాపు రూ.650 కోట్ల ఖర్చుతో 'స్టూడెంట్ కిట్లు' అందచేస్తారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ స్టూడెంట్ కిట్లు పంపిణీ చేస్తారు. బాలురకు

తరువాయి 2లో..

# పాఠశాలల్లో ఆట పరికరాలు ఏర్పాటు చేయాలి



శ్రీకాకుళం : పాఠశాలల్లో ఆట పరికరాలను ఏర్పాటు చేయాలని వార్డు, గ్రామ సచివాలయ విభాగం జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు అన్నారు. నాడు -నేడు పనులపై బుధ వారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత కార్యనిర్వాహక అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు పక్కాగా జరగాలన్నారు. గ్రానైట్, టైల్స్ ను మాత్రమే వినియోగించాలని, గోడలకు పుట్టీలు పెట్టినపుడు ఫ్లోరింగుపై మరకలు ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తరగతి గది నుండి మరుగుదొడ్ల వరకు వెళ్ళే మార్గంలో పార్కింగు టైల్స్ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. తలుపులు, కిటికీలకు నాణ్యమైన గడియలు వినియోగించాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో రాజీ లేదని ఆయన స్పష్టం చేసారు. జిల్లాలో నాడు నేడు మొదటి దశ పనుల క్రింద 1249 పాఠశాల లకు పనులు మంజూరు కాగా 1215 పాఠశాలల్లో పనులు ప్రారంభించడం జరిగింది. ఈ పనులను చేపట్టుటకు రూ.293.75 కోట్లతో అంచనాలు తయారు చేయడం జరిగింది. సమగ్ర శిక్షా అభియాన్ 430 పాఠశాలల్లోనూ, ఏపిఇడబ్ల్యుఐడిసి 284 పాఠశాలల్లోనూ, పంచాయతీ రాజ్ 277 పాఠశాలల్లోనూ, గిరిజన సంక్షేమ శాఖ 221 పాఠశాలల్లోనూ, మునిసిపాలిటీలు 37 పాఠశాలల్లోనూ నాడు నేడు పనులకు పర్యవేక్షణ చేస్తుంది. ఈ పాఠశాలల్లో నాడు నేడు పనుల్లో ప్రభుత్వం నిర్ధేశించిన పనులతో పాటు తాగు నీరు, విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు,మరుగుదొడ్లకు నిరంతర నీటిసరఫరా, మరమ్మతుల నిర్వహణ చేపట్టడం జరుగుతుంది.

ఈ సమావేశంలో సమగ్ర శిక్షా అభియాన్ సహాయ ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.వి.రమణ, కార్యనిర్వహక ఇంజనీర్లు కె.భాస్కర రావు, వి.వెంకట కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## 20లోగా నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ లో నమోదు

### - జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ

శ్రీకాకుళం : జాతీయ ప్రతిభా ఉపకార వేతనాల కొరకు ఈ నెల 20లోగా నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేసారు. అక్టోబర్ 20లోగా నమోదుచేయని లేదా రెన్యూవల్ చేయని విద్యార్థులకు వీఎ=హ్రా న్యూఢిల్లీ వారి నుండి స్కాలర్ షిప్ మంజూరుచేయబడదని ఆమె స్పష్టం చేసారు. గతేడాది నవంబర్ లో జరిగిన జాతీయ ప్రతిభా ఉపకార వేతన పరీక్ష ( NMMS) నందు సెలక్ట్ అయి ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలని ఆమె చెప్పారు. నేషనల్ ప్రతిభా పత్రముల వెనుక సూచించిన మార్గదర్శకాలకు అణుగుణంగా విద్యార్థి వివరాలను సంబంధిత వెబ్ సైట్ నందు నమోదుచేసుకోవాలని తెలిపారు. అలాగే నవంబర్ 2017 మరియు 2018 సం.లలో జరిగిన జాతీయ ఉపకార వేతన పరీక్షలలో సెలక్ట్ అయి ప్రస్తుతం 10వ తరగతి, ఇంటర్ చదువుతున్న విద్యార్థులు కూడా నేషనల్ స్కాలర్ షిప్ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేసుకోవాలని ఆమె సూచించారు. రెన్యూవల్ కొరకు గతేడాది విద్యార్థి యొక్క యూజర్ ఐడి మరియు పాస్ వర్డ్ లను ఉపయోగించి లాగిన్ కావచ్చున్నారు.

విద్యార్థి లాగిన్ నందు రెన్యూవల్ తర్వాత వచ్చిన దరఖాస్తును విద్యార్థి మరియు ప్రధానోపాధ్యాయులు లేదా ప్రిన్సిపాల్ సంతకం చేసి జిల్లా విద్యాశాఖాధికారి వారి కార్యాలయం, శ్రీకాకుళంనకు సమర్పించాలని కోరారు. విద్యార్థి లాగిన్ లో అప్లై లేదా రెన్యూవల్ చేసిన తర్వాత స్కూల్ లాగిన్ నందు ప్రధానోపాధ్యాయులు అప్రోవల్ చేయాలని, ఈ ప్రక్రియను ఈ నెల 20లోగా పూర్తి చేయాలని ఆమె స్పష్టం చేసారు.

## గురుకుల పాఠశాలలో ఎంపిక ప్రక్రియ పూర్తి : కన్వీనర్

శ్రీకాకుళం : జిల్లాలోని గురుకుల పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాల ఎంపిక లాటరీ ద్వారా పూర్తయిందని గురుకుల పాఠశాలల కన్వీనర్ జల్లు లక్ష్మణ మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ నియమించిన ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6 న బాలికలకు, 7 న బాలురకు లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ పూర్తయిందని అన్నారు. టెక్కలి లో 80 ఖాళీలను గాను 79 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మిగిలిన ఒక్క సీటు ను ఆర్ఫన్ కేటగిరి లో ఖాళీ ఉందని తెలిపారు. శ్రీకాకుళం కు 40 ఖాళీ లకు 39 మంది విద్యార్థులను లాటరీ ద్వారా ఎంపిక చేశామని ఆర్ఫన్ కేటగిరీలో ఒక్క ఖాళీ ఉందన్నారు. ఆమదాలవలస 80 ఖాళీ లకు 76 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. ఆర్ఫన్ కేటగిరి లో ఒకటి, ST కేటగిరి లో మూడు సీట్లు ఖాళీ గా ఉన్నాయన్నారు. పలాసా కు 40 సీట్ల కు 39, పాతపట్నం 40 కి 39 మంది విద్యార్థులను ఎంపిక చేశామని మిగిలిన ఒక్క సీటు ను ఆర్ఫన్ కేటగిరి లో ఖాళీ ఉందని తెలిపారు. మొత్తం 280 సీట్లకు 272 మంది బాలిక విద్యార్థినులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. బాలుర ఖాళీలను సంబందించి అంపోలు పాఠశాలకు 80 సీట్ల కు 79, నరసన్నపేట 40 కి 39 మంది విద్యార్థులను ఎంపిక చేశామన్నారు. సంతబొమ్మాళి 80 కి ఖాళీ లకు 73 మంది విద్యార్థులను ఎంపిక చేశారని వివరించారు. %ూ% కేటగిరి లో రెండు సీట్లు, ఎస్టి కేటగిరిలో ఐదు సీట్లు ఖాళీలున్నాయన్నారు. మొత్తం 200 సీట్లకు 191 మంది విద్యార్థుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని తొమ్మిది సీట్లు ఖాళీ గా ఉన్నాయని ఆ ప్రకటన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, జిల్లా విద్యాశాఖాధికారి చంద్ర కళ, బీసీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు, జిల్లా బీసీ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్స్, శ్రీకాకుళం డిబిసిడబ్ల్యూ, విద్యార్థుల తల్లిదండ్రుల తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళ పై అత్యాచారం చేసిన మానవ మృగాలను ఉరితీయాలి




ములగాడ : యూపీ లో దళిత మహిళపై అత్యాచారం చేసిన మానవ మృగాలను వెంటనే ఉరి తీయాలని పారిశ్రామిక ప్రాంత 59 వ వార్డు ఎస్.సి,ఎస్. టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గంట్యాడ అప్పారావు, బి ఎస్ పి 62 వ వార్డు అధ్యక్షులు సైదా సుదర్శన ఎం.ఎర్.పి.ఎస్ నాయకులు కింతాడా రాజశేఖర్ డిమాండ్ చేశారు.

బుధవారం అర్.టి.సి డిపో వద్ద అంబెడ్కర్ విగ్రహాన్ని పుల మాలలు వేసి అనంతరం యువకులు, మహిళలతో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ యూపీలో మనువాద, ఆధిపత్య కుల అహంకారంతో మనీషా వాల్మీకిని అతి ఘోరంగా అత్యాచారం చేసి, నాలుకను కోసి, విన్ను విరగొట్టి చావుకు కారణమైన వారిని ఉరి తీయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఢిల్లీలో జరిగిన నిర్భయ సంఘటన కంటే అత్యంత నీచమైన ఘోరమైన సంఘటన అని

తీవ్ర ఆవేధన వ్యక్తం చేశారు. రాజ్యాంగం అమలులో ఉన్నప్పటికీ మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎన్.ధర్మారావు, పెద మట్ల తాతాజీ,నడుపూరు రమణ, జై భీం బాక్సింగ్ క్లబ్ అధ్యక్షులు టైసన్ రామారావు, 58 వార్డు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన బంగారం ధర

దిల్లీ: బంగారం ధర తగ్గింది. దేశ రాజధాని దిల్లీలో మేలిమి పసిడి 10 గ్రాముల ధర రూ.694 తగ్గి రూ.51,215 గా ఉంది.

నిన్నటి ట్రేడింగ్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.51,909 వద్ద ముగిసింది. రూపాయి విలువ బలపడడం ధర తగ్గుముఖం పట్టడానికి కారణమైంది. దిల్లీలో కేజీ వెండి ధర రూ.126 పెరిగి రూ.63,427 వద్ద ముగిసింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 1,892 డాలర్లు ఉండగా.. వెండి ఔన్సు ధర 23.73గా ఉంది. మరోవైపు బుధవారం నాటి ట్రేడింగ్‌లో డాలరుతో రూపాయి మారకం విలువ 13 పైసలు బలపడి 73.33 వద్ద ముగిసింది. దేశీయ షేర్లు రాణించడం, విదేశీ పెట్టుబడులు పెరగడం కలిసొచ్చింది.

## దిల్లీలో ఏం జరిగింది?

### తెదేపా ఎంపీ రామ్మోహన్‌నాయుడు



శ్రీకాకుళం: విభజన చట్టంలో పేర్కొన్న విషయాలు ఎంతవరకు వచ్చాయో సీఎం జగన్ వివరించాలని తెదేపా ఎంపీ రామ్మోహన్‌నాయుడు డిమాండ్ చేశారు. ప్రత్యేకహోదాపై కేంద్రాన్ని అడిగారా?అని ప్రశ్నించారు. సీఎం దిల్లీ పర్యటనలో ఏం జరిగిందో మీడియాకు ఒక్కమాట కూడా ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. శ్రీకాకుళంలో ఆన్‌లైన్ ద్వారా నిర్వహించిన మీడియా సమావేశంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడారు. ప్రత్యేకహోదా కోసం కేంద్రాన్ని అడుగుతూనే ఉండాలని ప్రజలు వైకాపాకు ఓటు వేసి గెలిపించలేదని.. దాన్ని సాధించాలని అధికారం కట్టబెట్టారన్నారు. ఎప్పటికప్పుడు దిల్లీ వెళ్లి ప్రధాని మోదీ, కేంద్రహోం మంత్రి అమిత్‌షాతో జగన్ భేటీ అవుతున్నారని.. అక్కడ ఏం జరుగుతుందో ప్రజలకు ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే సీఎం జగన్ దిల్లీ వెళు తున్నారనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

**ఎందుకు కేంద్రంపై ఒత్తిడి తేలేకపోతున్నారు?**

ప్రత్యేకహోదాపై పార్లమెంట్ ఆవరణలో ఒక్కరోజైనా పోరాటం చేశారా? అని రామ్మోహన్‌నాయుడు ప్రశ్నించారు. వ్యక్తిగత లబ్ధికోసం పోలవరంను తాకట్టు పెట్టేలా జగన్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్రపై ఎక్కడలేని ప్రేమ కురిపించే వైకాపా.. విశాఖ రైల్వేజోన్ విషయంపై ఎందుకు మాట్లాడలేకపోతోందని నిలదీశారు. పార్లమెంట్‌లో నాలుగో అతిపెద్ద పార్టీగా ఉన్న వైకాపా ఎంపీలు అడిగితే కేంద్రం సమాధానం చెప్పదా? 22 మంది ఎంపీలు కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేలేకపోతున్నారు? అని ప్రశ్నించారు. దుగరాజపట్నం పోర్టు, అమరావతి నిధులు, చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్, వెనుకబడిన 7 జిల్లాల నిధులు, జీఎస్టీ నిధులపై ఎందుకు కేంద్రాన్ని ప్రశ్నించడం లేదని దుయ్యబట్టారు. సీఎం బాధ్యత తీసుకుని ఇవన్నీ అడగకపోతే రాష్ట్రానికి ఎలా న్యాయం జరుగుతుందో సమాధానం చెప్పాన్నారు. ప్రత్యేకహోదా అంటే వైకాపా భయపడి పారిపోయే పరిస్థితి ఎందుకు వచ్చిందో జగన్ సమాధానం చెప్పాలని రామ్మోహన్ డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రత్యేకహోదాపై ఎంతో ఉద్వేగంతో మాట్లాడి.. ఇప్పుడు ప్రజలకి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెదేపా అధినేత చంద్రబాబు సహా నేతలపై పెట్టిన కేసులల్లో ఆధారాలు లేనందునే రాష్ట్ర ప్రభుత్వం తోకముడిచిందన్నారు. ప్రభుత్వం క్రమశిక్షణలేని ఆర్థిక విధానాలతో రాష్ట్రం అప్పులపాలైందని ఆక్షేపించారు.

మొదటి పేజీ తరువాయి

## అవినీతికి తావునివ్వొద్దు

రూపొందించుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వం ఏదైనా ఇచ్చినప్పుడు సబ్సిడీ వస్తుందని, అప్పుడే అవినీతికి తెర లేస్తుందన్నారు. కానీ ఇక్కడ సబ్సిడీ లేకుండా లబ్ధిదారులకు నేరుగా నగదు ఇస్తున్నామన్నారు.అందుకే ఎలాంటి అవినీతికి తావు ఉండకూడదని ఆదేశించారు. ఇక పథకంలో ఆవు లేదా గేదె పొందిన వారికి ఆర్బీకేల ద్వారా పశు గ్రాసం కూడా పంపిణీ చేయాలని పేర్కొన్నారు. పశువుల సేకరణ, వాటికి దాణా, అవసరమైన మందుల పంపిణీ ప్రక్రియలో అమూల్ సంస్థ కూడా పాలు పంచుకోవాలని తెలిపారు. చదవండి: 42.43 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

నాణ్యత ముఖ్యం

-మేలుజాతి ఆవులు, గేదెలు మాత్రమే కొనుగోలు చేయాలి.

-అదే విధంగా నాణ్యతతో కూడిన నిర్వహణ (క్వాలిటీ ఆఫ్ మెయింటెనన్స్) కూడా ఎంతో ముఖ్యం.

-ఇందులో వెటర్నరీ యూనివర్సిటీ నిపుణులను కూడా ఇన్‌వాల్వ్ చేయండి.

మేకలుగొర్రెలు

మేకలు, గొర్రెలలో ఆడ, మగ రెండూ సేకరించాలి.

లబ్ధిదారులకు ఇస్తున్న రూ.75 వేలకు ఎన్ని మేకలు, గొర్రెలు వస్తే అన్నీ తీసుకోవాలి.

లబ్ధిదారులకు ఒక మగ మేకపోతు లేక గొర్రెపోతు తప్పనిసరిగా ఇవ్వాలి.

అదే విధంగా ఏ మాంసానికి (మేక లేక గొర్రె) డిమాండ్ ఉందో, ఉంటుందో తెలుసుకుని, వాటిని ఎక్కువగా సేకరించాలి.

ఇంకా ఏది పెంచుకుని, అమ్ముకుంటే ఎక్కువ లాభం ఉంటుందో తెలుసుకుని వాటిని లబ్ధిదారులకు ఇవ్వాలి.

మేకలు, గొర్రెల సేకరణలో కూడా పక్కాగా ఎస్ఓపీ ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.

పథకాలులబ్ధిదారులు

అదే విధంగా రాష్ట్రంలో వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా అమలుపై సమీక్షా సమావేశంలో అధికారులు పూర్తి వివరాలు తెలిపారు. పథకంలో ఇప్పుడు 21 లక్షల లబ్ధిదారులు ఉండగా, వారికి రూ.3937 కోట్లు,వైఎస్సార్ ఆసరా పథకంలో 87.74 లక్షల లబ్ధిదారులు ఉండగా వారికి రూ.6792 కోట్ల నిధులు విడుదల చేసినట్లు అధికారులు వెల్లడించారు. వారిలో స్వయం సహాయక బృందాలకు చెందిన 13.03 లక్షల మహిళలు రెండు పథకాల్లో ప్రయోజనం పొందారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం 33,486 ఔట్‌లెట్లు (కిరాణా దుకాణాలు) ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 8,836 ఔట్‌లెట్లు ఏర్పాటయ్యాయని, మిగిలినవి కూడా ఈ నెలాఖరులోగా ఏర్పాటవుతాయన్న అధికారులు, ఆ తర్వాత వాటి సంఖ్య ఇంకా పెరుగుతుందని చెప్పారు.

పాల ఉత్పత్తి

రాష్ట్రంలో రోజూ 412.1 లక్షల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతున్నాయన్న అధికారులు, 9,889 గ్రామాల్లో పాల ఉత్పత్తి బాగా ఉందని తెలిపారు. వాటిలోనూ పాలు అత్యధికంగా ఉత్పత్తి అవుతున్న 6,510 గ్రామాల్లో పాల సేకరణకు ఆర్బీకేల వద్ద అదనంగా గదులు నిర్మించాలని ప్రతిపాదించామని, తద్వారా రోజూ 75 లక్షల లీటర్ల పాలు సేకరించవచ్చని పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగంగా ఆ 6510 గ్రామాల్లో 1000 నుంచి 5 వేల లీటర్ల సామర్థ్యంతో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు (బీఎంసీయూ) ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం మీద రాష్ట్రంలో వచ్చే ఏడాది జూలై 31 నాటికి, బీఎంసీయూల ఏర్పాటుతో పాటు, పాల సేకరణ ప్రక్రియ మొదలవుతుందని అధికారులు వివరించారు.

ఆవులు, గేదెల కొనుగోలు

రాష్ట్రంలో 3.43 లక్షల గేదెలు, 2.20 లక్షల ఆవులు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు సమావేశంలో ఆ శాఖ అధికారులు వెల్లడించారు. తొలి ఏడాది 40 వేల ఆవులు, 55 వేల గేదెలు, రెండో ఏడాది 1.80 లక్షల ఆవులు, 2.88 లక్షల గేదెలు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా 2.97 లక్షల మేకలు, గొర్రెలు సేకరించి పంపిణీ చేయనున్నట్లు అధికారులు వివరించారు. ఈ సమావేశానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, సీఎస్ నీలం సాహ్ని, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదీతో పాటు, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం అవాస్తవం

సూచినల మేరకు గత మూడు సంవత్సరాలుగా డీమ్డ్ టూ బీ యూనివర్సిటీగా మార్పు చేయడం జరిగింది. గీతం జారీచేసే అధికారిక ధ్రువపత్రాలలో సయితం గీతం డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ అనే వాడటం జరుగుతోంది. పలు దినపత్రికలకు జారీచేసిన ప్రకటనలను గమనించినా ఈ వాస్తవం బోధపడుతుంది. అయితే దేశంలోని కొన్ని డీమ్డ్ విశ్వవిద్యాలయాలు ఇంకా పాత పద్ధతినే అనుసరిస్తూ ఉండడంతో యూజిసి మరోమారు ఈ ఏడాది మే 27న సర్క్యులర్ జారీచేసింది. దీనిని పూర్తిగా అర్ధం చేసుకోని కొందరు, ఆ సర్క్యులరను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో తప్పుడు కథనాలను ప్రచారం చేస్తున్నారు. ఈ విధమైన నిర్లక్ష్యపు, నిరాధార వార్తలను ప్రచారం చేయడం వెనుక గల దురుద్దేశాలను ప్రజలు, విద్యావంతులు అర్ధం చేసుకోగలరని భావిస్తున్నాము. ప్రతిష్టాత్మక ఉన్నత విద్యా సంస్థలపై సోషల్ మీడియాలో వచ్చే ఇటువంటి అసత్య కథనాల్లోని నిజానిజాలను నిర్ధారించుకోవడానికి యూజిసి, ఏఐసీటీఈ వంటి చట్టబద్ధ నియంత్రణ సంస్థలనో లేదా విశ్వవిద్యాలయ వర్గాలనో సంప్రదించగలరని విజ్ఞప్తి చేస్తున్నాం.

## 42.43 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి

స్కై బ్లూ రంగు, బాలికలకు నేవీ బ్లూ రంగు బ్యాగులు అందిస్తారు. కోవిడ్ నేపథ్యంలో ఒక్కో విద్యార్థికి మూడు మాస్కులు కూడా పంపిణీ చేస్తారు.

కాగా.. రాష్ట్రంలో విద్యాశాఖకి సీఎం వైఎస్ జగన్ అత్యంత ప్రాధాన్యతనిచ్చి జగనన్న గోరుముద్ద, అమ్మఒడి, నాడు-నేడు ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. విద్యాశాఖలో సంక్షేమ పథకాల ద్వారా డ్రాప్ అవుట్స్‌ని తగ్గించడం, ప్రాథమిక స్థాయి నుంచే అత్యుత్తమ విద్యని అందించడమే లక్ష్యంగా పనిచేస్తుండటం ప్రభుత్వ పనిచేస్తుండటం గమనార్హం.


## ఏపీలో హమాలీల ఛార్జీలు పెంపు

డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వడానికి ప్రముఖ శిక్షణా సంస్థ ఎక్స్‌ఎల్‌ఆర్ ముందుకు వచ్చిందని స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ అర్జా శ్రీకాంత్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌ఎల్‌ఆర్ సంస్థ సీఈవో రామ్‌తవ్వ ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ)తో మంగళవారం ఎంవోయు కుదుర్చుకున్నారని తెలిపారు. దీని ప్రకారం డేటా అనాలసిస్, క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, బిగ్ డేటా వంటి ఎమర్జింగ్ టెక్నాలజీల్లో ఇంజనీరింగ్ విద్యార్థులకు, అధ్యాపకులకు ఎక్స్‌ఎల్‌ఆర్ సంస్థ శిక్షణ ఇవ్వనుందని పేర్కొన్నారు.

## *ఆ 18 రాష్ట్రాల్లో రికవరీ రేటు 85% పైనే..!*

### జాతీయ సగటు కన్నా అధికం

### ఏపీలో 92.2%.. తెలంగాణలో 86.5%



ఇంటర్నెట్ డెస్క్: గత కొన్ని వారాలతో పోల్చి చూస్తే దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి కాస్త తగ్గినట్టే కనిపిస్తోంది. భారత్‌లో కోలుకుంటున్నవారి సంఖ్య రోజురోజుకీ గణనీయంగా పెరుగుతుండటంతో బుధవారం మరో మైలురాయిని చేరింది. దేశవ్యాప్తంగా రికవరీ రేటు ప్రస్తుతం 85.02%గా నమోదైంది. ప్రస్తుతం కరోనాతో పోరాడుతున్న వారి సంఖ్య కంటే కోలుకున్న వారి సంఖ్య 48 లక్షలకు పైనే ఉండటం సానుకూలాంశం. దేశంలో గడిచిన 24 గంటల్లో దాదాపు 12 లక్షల శాంపిల్స్ పరీక్షించగా.. 72 వేల కొత్త పాజిటివ్ కేసులు వచ్చాయి. దీంతో మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 67,57,131కి పెరిగింది. వీరిలో 57,44,693 మంది కోలుకోగా.. 1,04,555 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 9,07,883 క్రియాశీల కేసులు దేశంలో ఉన్నాయి. జాతీయ సగటు రికవరీ రేటు 85శాతం కాగా.. 18 రాష్ట్రాలు/ కేంద్రపాలిత ప్రాంతాల్లో ఈ రేటు 85శాతానికి పైనే ఉన్నట్టు కేంద్ర ఆరోగ్యశాఖ విడుదల చేసిన గణాంకాలు పేర్కొంటున్నాయి.

ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 8,22,71,654 శాంపిల్స్ పరీక్షించారు.

# కోవిడ్ జాగ్రత్తలపై ఎస్డీఐలో వెబినార్




విశాఖపట్నం : లాక్ డౌన్ కారణంగా ఆరు నెలల విరామం తర్వాత ఈ నెల 5 నుండి దీన్ దయాళపురంలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో నైపుణ్య శిక్షణా కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కోవిడ్ ముందస్తు జాగ్రత్తలలో భాగంగా బుధవారం నాడు ఇన్స్టిట్యూట్ లో ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కావ్యచంద్ విర్చ్యువల్ పద్ధతిలో అవగాహనా సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా హాజరైన 60 మంది విద్యార్థులతో ఆమె మాట్లాడుతూ 20 లేక 30 ఏళ్ళ వయసులో వున్న యువత తమను కరోనా వైరస్ సోకదనే అపోహలో వున్నారని, వ్యాధి నిరోధక శక్తి మనిషికి జన్యుపరంగా గానీ, పెరిగే పరిస్థితులవల్ల గాని సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరు పోషకాహారాన్ని తీసుకుని, యోగా, ధ్యానం ద్వారా మానసికానందాన్ని పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. సామాజిక దూరాన్ని పాటించి, మాస్క్ వాడకం, చేతుల పరిశుభ్రత ద్వారా వైరస్ ను దూరంగా వుంచుకోవచ్చని అన్నారు. ఎస్డీఐ తీసుకున్న అన్ని భద్రతా జాగ్రత్తలని పాటిస్తూ క్షేమంగా శిక్షణ పూర్తిచేసుకోవాలని ఆమె అభిలషించారు. కార్యక్రమంలో నరసింహ దాసు, మహేష్, కిరణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## గెస్ట్‌హౌస్ డీన్‌గా ఆచార్య షారోన్ రాజు బాధ్యతల స్వీకరణ

### అభినందించిన ఆచార్యులు



ఆంధ్రవిశ్వవిద్యాలయం : ఏయూ గెస్ట్‌హౌసెస్ డీన్‌గా ఐఏఎస్ఇ ఆచార్యులు టి.షారోన్ రాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం ఉదయం ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలోని కార్యాలయంలో నూతన డీన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆచార్య షారోన్ రాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయం అధికారుల ఆకాంక్షలకు, సూచనలను అనుగుణంగా గెస్ట్ హౌస్‌ల నిర్వహణ జరుపుతామన్నారు. విశ్వవిద్యాలయం అవసరాలకు అనుగుణంగా వీనిని తీర్చిదిద్ది అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు తనపై ఉంచి అప్పగించిన బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వహిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆచార్య షారోన్ రాజును ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## టీడీపీ ఆధ్వర్యములో రక్తదాన శిబిరాలు

భీమునిపట్నం : నందమూరి బాలకృష్ణ పిలుపు మేరకు విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయాలలో మహా రక్తదాన శిబిరం టిడిపి పార్టీ కార్యకర్తలు,అభిమానుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు టీడీపీ పార్టీ భీమిలి నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు మరియు భీమిలి జోన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 8న,1 వ డివిజన్ నుండి 25 వ డివిజన్ వరకు,9న 26 వ డివిజన్ నుండి 50 వ డివిజన్ వరకు, 10న 51 వ డివిజన్ నుండి 75 వ డివిజన్ వరకు, 11న 76 డివిజన్ నుండి 98 వ డివిజన్ వరకు రక్తదానం లో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

## డిడిలు చెల్లించినవారికి వెంటనే ఇల్లు కేటాయించాలి

### -సిపిఎం డిమాండ్

విశాఖపట్నం : గ్రేటర్ విశాఖనగరంలో పిఎంఏవై పథకం పేర సుమారు 27వేలమంది వద్దనుండి 25వేలురూపాయిల డిడిలు 2018సం॥లో కట్టించుకూని ఇప్పుడు జివిఎంసి కమీషనర్ గారు డిడిలు కట్టిన ఇళ్ళు అన్నిటిని రద్దు చేసి మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పడాన్ని భారతకమ్యూనిస్టుపార్టీ(మార్క్సిస్టు) గ్రేటర్ విశాఖనగర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది, డిడిలు చెల్లించిన వారికి వెంటనే ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.

నగరంలో అర్హులందరికి ఇల్లు ఇస్తామని, పేదలందరికి పక్కాఇల్లు అన్న రాష్ట్రప్రభుత్వం తన రాజకీయ లబ్దికోసం నిర్లక్ష్యం చేసారు. గాజువాక, మల్కాపురం, పెందుర్తి , అగనంపూడి, మదురవాడ, ఆరిలోవ మొదలగు ప్రాంతాలలో నిర్మాణం ప్రారంబించి కోన్ని ఇల్లు పూర్తిచేసినవి ఉండగా, 80శాతం పూర్తిఅయినవి ఎక్కవభాగం ఉన్నాయి. కోన్ని బిల్లులు ఇవ్వాక పునాదులవద్దే ఉండిపాయాయి. ప్రభుత్వం తన అనుసరులకు పంపిణి చేసుకోవడం కోసం కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని ప్రచారం చేస్తున్నారు. ఈ పథకంలో డిడిలు కట్టిన లబ్దిదారులందరు వడ్డీలకు అప్పులు చేసి డిడిలు కట్టారు, రెండున్నర సంవత్సరాల తరువాత ఇప్పుడు ఆ డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పడాన్ని తీవ్రంగా నిర్లక్ష్యనికి నిదర్శనం దీనిని వ్యతిరేకిస్తున్నాము,

కావున ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం పునరాలోచించుకోవాలని,డబ్బులు కట్టిన వారందరికీ తక్షణమే ఇళ్లను కేటాయించాలి. నిధులు కేటాయించి అశంపుర్తిగా ఉన్నా ఇల్లులను వేంటనే నిర్మించాలి, లేదంటే పెద్దఎత్తున లబ్దిదారుల అందోళన చేస్తామని హెచ్చరింస్తున్నాం.

# మహోన్నత వ్యక్తిని కోల్పోయాం

### 29వవార్డు వైస్సార్సీపీ నేత మాజీ ప్రెసిడెంట్ మన్యాల శ్రీనివాస్



విశాఖపట్నం : విఎంఆర్డీఏ ఛైర్మన్, టీటీడీ బోర్డు మెంబర్ ద్రోణంరాజు శ్రీనివాస్‌కు బుధవారం 29వ వార్డు మాజీ ప్రెసిడెంట్ (వైఎస్సార్‌సీపీ), రాష్ట్ర కార్యదర్శి యువజన విభాగం మన్యాల శ్రీనివాస్ సంతాపం తెలియజేశారు. ద్రోణంరాజు శ్రీనివాస్ రావు లేక పోవడం పెద్ద దిక్కు దూరంమైనట్లుగా ఉందని నాకే కాకుండా రాష్ట్రానికి మరియు విశాఖ ప్రజలుకు మరియు వైఎస్సార్‌సీపీ పార్టీకి తీరని లోటు అని, ఒక్క రోజు కూడా కార్యకర్తలుని చూడాకుండా ఉండలేరు మీరు మీ కుటుంబ కన్నా కార్యకర్తలతో ఎక్కువగా ఉండే మీరు ఈరోజు మమ్మల్ని అందరిని వదిలేసి, మీ యొక్క చిరు నవ్వులకు దూరమైన ప్రజలు ఎలా, మీ యొక్క అండ, దండ లేక మీ భరోసా లేక ఈ విశాఖ ప్రజలుకు ఈ ఉత్తరాంధ్ర ప్రజలుకు దిక్కు మొక్క, ఎవరు, ఉత్తరాంధ్ర అభివృద్ధికి, విశాఖ నగర అభివృద్ధికి ద్రోణంరాజు శ్రీనివాస్ రావు చేసిన సేవలు చిరస్మరణీయం, విలువలుతో కూడిన రాజకీయాలు చేసే వారు అని వైఎస్సార్‌సీపీ నేత మన్యాల శ్రీనివాస్ అన్నారు. ఒక మహోన్నత వ్యక్తిని కోలుపోయాం అని ఆవేదన వ్యక్తము చేసారు. ముఖ్యంగా మా 29వ వార్డు ప్రజలు తరుపున మరియు విశాఖ ప్రజలు తరుపున, ఆయన పేరు చిరస్థాయిగా ఉండే విధంగా ద్రోణంరాజు శ్రీనివాస్ రావు జ్ఞాపకార్థంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం లో ఎక్కడ అయినా విగ్రహం పెట్టడంమే కాకుండా, అతను పేరును విశాఖ లో త్వరలో ప్రభుత్వం కట్ట బోయే వసతి గృహాలకు అతను పేరు పెట్టాలి అని మా యొక్క ప్రధాన డిమాండ్ మీ ద్వారా తెయజేసుతుతున్నాము.

## రక్షణ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శికి ఏయూ డాక్టరేట్

### అభినందించిన వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి ఉత్తర్వులు స్వీకరిస్తున్న హరి ప్రసాద్

ఏయూ : భారత రక్షణ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి పూడి హరి ప్రసాద్‌కు ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ లభించింది. కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యులు జి.సుదర్శన రావు పర్యవేక్షణలో 'పవర్ సెక్టార్ రిఫార్మ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్- ఏ స్టడీ విత్ రిఫరెన్స్ టు ఆంధ్రప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(ఏపి ఇపి డి సి ఎల్)' అంశంపై జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బుధవారం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. ఈ సందర్భంగా పూడి హరి ప్రసాద్‌ను వర్సిటీ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి అభినందించారు. కేంద్ర ప్రభుత్వంలో ఉన్నత పదవీ బాధ్యతలను నిర్వహిస్తూ పరిశోధనపై ఆసక్తితో డాక్టరేట్ సాధించడం హర్షదాయకమన్నారు.

## గాజువాక వాంబే కాలనీలో దారుణం

***- పదహారేళ్ల బాలికపై పాస్టర్ అత్యాచారయత్నం***

***- పోలీసులను ఆశ్రయించిన బాధిత కుటుంబ సభ్యులు***

గాజువాక : నియోజకవర్గంలో వాంబే కాలనీ లో దారుణం చోటు చేసుకుంది. మైనర్ దళిత బాలిక పై అత్యాచారానికి పాల్పడిన పాస్టర్ ను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం....వాంబే కాలనీలో నివాసం ఉంటున్న ఒక మైనర్ బాలిక సమీపంలోని చర్చి ప్రార్థన కోసం వెళ్లగా పాస్టర్ నానిబాబు అలియాస్ హెవెల్ మాయమాటలు చెప్పి అత్యాచారం చేసినట్లు బాలిక తల్లిదండ్రులకు తెలిపింది. దీంతో మంగళవారం ఉదయం జరిగిన ఈ సంఘటన పై బాలిక తల్లిదండ్రులు నిందితుడు నానిబాబు అలియాస్ హెవెల్ పై గాజువాక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హెవెల్?ను గాజువాక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసును దిశ డి ఎస్ పి విచారించవలసి ఉందని, తదుపరి సమాచారం వెల్లడిస్తామని గాజువాక సి ఐ మల్లేశ్వరరావు తెలిపారు.

# పిఎసిఎస్ ద్వారా రైతులకు రుణాలు పంపిణీ



రుణాలు అందజేస్తున్న దృశ్యం

కొయ్యూరు : కొయ్యూరు పిఎసిఎస్ ద్వారా రైతులకు రుణాలను బుధవారం కొయ్యూరు పిఎసిఎస్ చైర్మన్ అప్పన గజ్జయ్యదొర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజన్‌కు గాను 393 రైతులకు ఒక కోటి 74లక్షల 46వేల 500 అందజేశామన్నారు. ఇందులో 22 మంది కొత్త రైతులు ఉన్నారన్నారు. 758000 కొత్త రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఎం.సన్యాసి దొర, వరలక్ష్మీ, సూపర్‌వైజర్ జెవి.రమణ, సిఇఒ కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ మాజీ ఇన్‌ఛార్జి సునీల్ దేవ్‌దర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కెఎన్ఆర్



గాజువాక: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విజయవాడ పర్యటనలో భాగంగా, విజయవాడ వచ్చిన బీ.జే.పి ఆంధ్ర రాష్ట్ర మాజీ ఇంచార్జ్ సునీల్ దేవదర్‌ని, ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ, బీ.జే.పి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పి.పి.ఎన్ మాధవ్‌ని విజయవాడ బీజేపి పార్టీ కార్యాలయంలో...

గాజువాక బీజేపి కన్వీనర్ డా.కరణంరెడ్డి నరసింగరావు మర్యాదపూర్వకంగా కలసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గంలో పలు విషయాలపై చర్చించినట్లు కే.ఎన్.ఆర్ తెలిపారు.

***అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా***

## అయితి అప్పలనాయుడు యాదవ్



గాజువాక: అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా నగరానికి చెందిన ఐతి అప్పల నాయుడు నియమితుల య్యారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ లాకా వెంగల్ రావు యాదవ్, సెక్రటరి జనరల్ గొంప అప్పారావులు బుధవారం నియామకపు ఉత్తర్వులు జారీ చేసినట్లు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యవర్గం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఈ సందర్భంగా విజయవాడలోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అఖిలభారతీయ యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్రయ్య యాదవ్, అఖిలభారతీయ యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డొక్కు సుబ్రహ్మణ్యం యాదవ్, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కుండల సాయికుమార్ యాదవ్ గార్ల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు డా.లాకా వెంగళ రావ్ యాదవ్ గారి చేతులమీదుగా అప్పలనాయుడుకు ఉత్తర్వులు అందజేశారు. యాదవ సమాజం ఆర్థిక, రాజకీయ పురోభివృద్ధికి తన శక్తివంచన లేకుండా కృషిచేస్తానని ఈ సందర్భంగా అయితి అప్పల నాయుడు పేర్కొన్నారు. ఇంత గొప్ప అవకాశం ఇచ్చిన పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ,తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని శక్తి మేరకు సంఘ పటిష్టతకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

# దళిత బాలికపై హత్యాచారం చేసిన పాస్టర్ ను దిశ చట్టం కింద కేసు పెట్టి కఠినంగా శిక్షించాలి

## - విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు, గాజువాక మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు డిమాండ్



గాజువాక : దిశ చట్టం అంటూ హడావిడి చేసి, గంట కంటే ముందు జగన్ వస్తారు అని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఆ చట్టాన్ని నేటి వరకు కార్యరూపం దాల్చక పోవడం విచారకరమని రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తంచేశారు. గాజువాక నియోజకవర్గంలో అత్యాచారానికి గురైన బాధిత కుటుంబానికి బుధవారం విశాఖ పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తో కలిపి పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 16 నెలలు నుంచి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు జరిగాయన్నారు. వైకాపా పాలనలో మహిళలకు పూర్తిగా భద్రత కరువైందని అన్నారు. దిశ చట్టం అంటూ హడావుడి చేసిన ప్రభుత్వం గాజువాక లో పదహారేళ్ల దళిత బిడ్డపై జరిగిన అత్యాచారానికి వత్తాసు పలకడం శోచనీయమన్నారు. విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టిన చర్చి పాస్టర్ పై కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే తీవ్రమైన ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వం తక్షణమే దిశ చట్టం కింద కేసు నమోదు చేసి బాదిత బాలికకు 20 లక్షల రూపాయలు, ప్రభుత్వ ఉద్యోగం మరియు బాలిక భరోసాకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా దళిత అధ్యక్షులు పుచ్చా విజయ్ కుమార్, విశాఖ పార్లమెంట్ మహిళా అధ్యక్షులు సర్వసిద్ధి అనంతలక్ష్మి, అర్బన్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి ప్రసాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పులి వెంకట రమణ రెడ్డి, వార్డు నాయకులు గోమాడ వాసు, దళిత మహిళా నాయకురాలు సిగటాపు సుజాత, సమ్మిడి ఉమా, కాకి స్వరూప రాణి, రెట్టి జయమ్మ, కనితిక సన్యాసమ్మ, ఎర్ర మధులత, స్వర్ణపుడి రాంబాయ్, రెట్టి వాసు, జగదీష్, బెల్లంకొండ రాజన రాజు, మొల్లి పెంటి రాజు, చెరుకూరి నాగేశ్వర రావు, కర్రి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## హింస వద్దన్న పరమహంస

గాంధీజీ పుట్టి నేటికి వందేళ్లయింది. అయితే వారి సిద్ధాంతాల ప్రాముఖ్యతను బేరీజు వేయడంలో గడిచిన రెండు దశాబ్దాల కాలమే ఎంతో ముఖ్యమైనది. ఈ రెండు దశాబ్దాలలోనూ ఎన్నో మార్పులు వచ్చాయి. నిజానికి ఈనాడు గాంధీజీ ఆశయాలు, దృక్పథం అనుసరణీయాలు, కాలానుగుణ్యమైనవి అన్న విషయాలు చర్చనీయాంశాలు అయ్యాయి. గాంధీజీ అభిప్రాయాల మీద ఈనాడు ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నాయో, ఆయన ఉన్న రోజుల్లోనూ అన్ని అభిప్రాయ భేదాలుండేవి. అయితే ఆనాడు ఆయన సిద్ధాంతాలు ఆనాటికి వర్తిస్తాయా, వర్తించవా అన్న చర్చ అంతగా జరగలేదు. అందుకు ఒక విధంగా ఆయన వ్యక్తిత్వమే కారణం.

ఆనాటి ఆంగ్ల ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటం కూడా గాంధీజీ సిద్ధాంతాల మీద విశ్వాసాన్ని, గౌరవాన్ని కలిగించడానికి దోహదం చేసింది. గడిచిన ఈ రెండు దశాబ్దాలలోనూ మనం మూడు ఘట్టాలను అధిగమించినట్టు కనిపిస్తుంది. గాంధీజీని ఇంచుమించు దేవునిగా భావించగల వాతావరణం అలుముకున్న రోజులు పోయాయి. ఆ తర్వాత గాంధీజీని మహాత్ముడిగా పూజించడం, ఆయన

ఆశయాలను గౌరవ ప్రపత్తులతో మననం చేసుకోవడం కేవలం నిత్యకృత్యాలుగా మారిన రోజులు కూడా పోయాయి. కొన్నేండ్ల కిందటే మనం మూడో ఘట్టంలోకి కూడా అడుగుపెట్టాం. రానురాను యంత్రతంతుగా జరిపించే ఆ తతంగం కూడా మందగిస్తున్న ఘట్టం ఇది. అందువల్ల ఈ శతజయంతి ఉత్సవాల సందర్భంలో మనల్ని మనమే వేసుకోవాల్సిన ప్రశ్న ఒకటి ఉదయిస్తుంది. మళ్లీ మనం ఈ శ్రద్ధాసక్తులు లేని కార్యక్రమాలను పునరుద్ధరించడానికి ఈనాడు ప్రయత్నించాలా? లేక నిజమైన విశ్వాసంతో ఈ సిద్ధాంతాలను మనసారా గౌరవించి, గాఢంగా అభిమానించి అవగాహన చేసుకునేందుకు తోడ్పడే వాతావరణం సృష్టించు కోవాలా? అని.

సమాజం అస్తవ్యస్తం కాకుండా కొత్త మార్పులు తీసుకురావడమే మనం ఎప్పుడూ ఎదుర్కొంటూ ఉన్న క్లిష్ట సమస్య. అయితే దురదృష్టవశాత్తు మార్పులు తేకుండా అన్యాయాన్ని ఎదుర్కోవడం కానీ, సంఘ వ్యవస్థను ఛిన్నాభిన్నం చేయకుండా మార్పులు తేవడం కానీ సాధ్యపడలేదు. సాంఘిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయినప్పుడు మానవ సంఘం అనేక ఇక్కట్లకు లోనవుతుంది.

గాంధీజీ దృక్పథం సమగ్రమైనది సమ్యగ్దర్శనాయుతమైనది అన్నంతమాత్రాన భవిష్యత్తులో ఈ దృక్పథం స్థానమేదో నిర్ణయించడంలో సందిగ్ధాలకు తావుండవలసిన పనిలేదు. ఆయన దృక్పథంలోని కాలాన్ని, ఎల్లలను కూడా అధిగమించి చరిత్రలో గాఢంగా నిలిచే సత్యాలేవో, దేశ కాల పరిధులకు లోబడిన అంశాలేవో గత రెండు దశబ్దాల చరిత్రే ధృవపరిచింది. ఈ దృష్టే ఆయనను 'మహాత్ముడిని చేసింది'. మన దేశ అవధులను కూడా అధిగమించి సర్వత్రా పరివ్యాప్తం కాగల ఒక ప్రత్యేకతను ఆయన సిద్ధాంతాలకు ఆపాదించింది. ఈ గాంధేయ దృక్పథం ప్రసరింపజేయవలసిన వివిధాంశాలు దేశ కాలాలను బట్టి మారితే మారవచ్చు. ఆ విధమైన మార్పుకు అనుకూలంగా ఉండటం దాని ప్రాథమిక సత్య లక్షణానికే నిదర్శనంగానీ దాని అసమగ్రతకు కాదు.

అసలు గాంధీజీ దృక్పథానికి సంబంధించిన అత్యంత మూలభూతమైన అంశమేది?.. ఇక్కడ మూలభూతం అనే మాటకు, ఈయన దృక్పథానికి సంబంధించిన ఇతర అంశాలు ఈ ప్రాతిపదిక సిద్ధాంతం నుంచి ఉద్భూతమౌతాయని మాత్రమే అర్థం కాక, వివిధ సమయాల్లోనూ, వివిధ పరిస్థితుల్లోనూ కూడా ఈ సిద్ధాంతాలు క్రియాశీలమైనవిగా ఉంటాయని భావించాలి. దీనిదృష్ట్యా, సాంఘిక పరివర్తన యొక్క గతిశీలతనే గాంధీజీ ప్రసాదించిన మూలసూత్రంగా పేర్కొనవచ్చు. ప్రసిద్ధ సాంఘిక శాస్త్రవేత్త కారల్ మార్క్స్ వలనే గాంధీజీ కూడా ప్రపంచాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా దానిని మార్చవలసిన ఆవశ్యకతను కూడా గుర్తించారు. ఇటువంటి మార్పును సాధించడానికై ఆయన చూపించిన సాధనోపాయాలు వేలాది యుగాల మానవ చరిత్రలో అపూర్వమైనవి. సాంఘిక పరివర్తనను సాధించడానికి అప్పటివరకు బలప్రయోగం, యుద్ధం మాత్రమే సాధనంగా ఉండేవి. అయితే, గాంధీజీ అహింసా సిద్ధాంతాన్ని ప్రవచించిన తొలి ప్రవక్త కాదు. ఆయనకు పూర్వం ఎందరో మహానుభావులు అహింసా ధర్మాన్ని ప్రబోధించారు. అయినప్పటికీ వారందరూ 'అహింస'ను సమాజంలో వ్యక్తిగా మనుగడ సాగించడానికై మానవునికి అందుబాటులో ఉన్న ఒక జీవన విధానంగా మాత్రమే పరిగణించారు. అయితే వ్యక్తిగత జీవితంలో మార్పు తేవడానికే కాకుండా సమాజంలో మార్పు తీసుకొని రావడానికి, అంతర్జాతీయ జీవితంలో వివిధ సామాజిక వ్యవస్థల మధ్యగల సంబంధాలలో మార్పును తేవడానికి కూడా 'అహింస'ను సాధనంగా వినియోగించవచ్చునని గాంధీజీ రుజువు చేశారు. ఇదే ఆయన విశిష్టత.

# శ్రీ చరణుల సన్నిధిలో బొగ్గు శ్రీను





పెందుర్తి: జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షుడు డాక్టర్ బొగ్గు శ్రీను బుధవారం శారదాపీఠాన్ని సందర్శించి శ్రీ చరణుల ఆశీర్వచనం పొందారు. ముందుగా శారదా పీఠం ప్రాంగణంలో ఉన్న దేవతామూర్తులను సందర్శించి దర్శనాలు చేసుకున్నారు. అనంతరం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి వారి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి దీవెనలు పొందారు.

# అన్నగా అండగా ఉంటా...

### - పోన్ కాల్ ద్వారా బాధితులకు ఓదార్పు
### - బాలిక బాగోగులు మొత్తం చూసుకుంటాం
### - తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారాలోకేష్



గాజువాక: నియోజకవర్గంలో దళిత బాలికపై ఒక పాస్టర్ అత్యాచారం చేసిన ఘటనపై తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారాలోకేష్ స్పందించారు. ఈ మేరకు బుధవారం గాజువాక బాధితులను ఓదార్చేందుకు వెళ్ళిన తెదేపా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనితా, విశాఖపార్లమెంటు తెదేపా అద్యక్షులు మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావుల చరవాణికి ఫోనుద్వారా బాధితుల కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సంఘటనలో బాధితబాలిక మేనత్తతో చరవాణి ద్వారా మాట్లాడుతూ కుటుంబానికి తెదేపా సంఘీభావం తెలుపుతుందని అన్నారు. బాలికకు అన్నివిధాలుగా ఆదుకుంటామని, బాలిక బాగోగులను చూస్తామని బాలిక మేనత్తకు హామీ ఇచ్చారు. ఈ సంధర్బంగా వంగలపూడి అనిత మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణకరువైందని అన్నారు. దిశ చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోలేదని ధ్వజమెత్తారు. గన్ కన్నా ముందు జగన్ వస్తాడని బాధితులను ఓదార్చి వారికి తగిన న్యాయం చేస్తాడని పలికిన ప్రగల్భాలు నేడు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని వాపోయారు. విశాఖ పార్లమెంటు తెదేపా అద్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో నిత్యం మహిళలు అత్యాచారాలకు, కిడ్నేపింగ్లకు, హత్యలకు లోనవుతున్నారని అన్నారు. దిశ చట్టం పేరుకే తప్ప ఇంతవరకు ఎవరిపై చర్యలు తీసుకోలేదని, అందుకే మృగాళ్ళు రెచ్చిపోతున్నారని అన్నారు. పదిమందికి మంచిన బోధించే పాస్టర్లే ఇటువంటి చర్యలకు పాల్పడితే మిగిలినవారి పరిస్థితి ఎలాఉంటుందో ఆర్ధమవుతుందని అన్నారు. ఇప్పటికైనా బాధితులకు అండగా ఉండాలని, ఆమెకు తగిన న్యాయం చేయాలని, రూ. 20లక్షలు నష్టపరిహారంతోపాటు, ఒక ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని వైకాపా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.



*జిల్లా సంయుక్త కలక్టరు ఎం .వేణుగోపాలరెడ్డి బుధవారం నాడు మునగపాక, అచ్చుతాపురం మండలాలలో పర్యటించారు. ఈ పర్యటనలో మునగపాక మండలం ఒంపోలు గ్రామ సచివాలయం , రైతు భరోసా కేంద్రాలను తనిఖీ చేసారు. రైతు భరోసా కేంద్రం ద్వారా రైతులకు అందుతున్న సేవలను గూర్చి రైతులతో మాట్లాడారు. విత్తనాలు, ఎరువులు, మందులు సక్రమంగా అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయంలో మౌళిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ తనిఖీ చేసారు. సచివాలయం ద్వారా అందించే సేవలలో లోపాలు లేకుండా చూడాలని సచివాలయ ఉద్యోగులకు సూచించారు. సచివాలయంలో అందించే సేవలకు సంబంధించిన సమాచారం బోర్డులపై ప్రదర్శించాలని సచివాలయ ఉద్యోగులకు తెలిపారు.*

# కవి సమయం

## 'మహిమలు'

చతుర్ధశ భువన భారాన్ని
లోకహితం కొరకు మోయు ఆదిశేషుడు
ఆదిశేషుడను అవలీలగా
మూపున వహించు ఆది కూర్మమూర్తి
సముద్రమున కృంగిన భూమాతను
కోరలతో పైకెత్తి లోక హితం
గావించిన శ్రీ మహా విష్ణువు
లోక కంటకులను సంహరించి
దుష్టశిక్షణ, శిష్ట రక్షణ, సాధుజన సంరక్షణ
దశావతారాల రూపంలో గావించిన శ్రీహరి
మహాత్ముల మహిమలు అనంతం

... కవిత రచన
సి.ప్రతాప్

# పంచాంగం

మాసం : అధిక ఆశ్వయుజ ; తిథి :షష్ఠి ఉ.11.42; మృగశిర రా.7.12; తె.వ.3.58ల 5.38.
గురువారం 08-10-2020

**మేషం** : సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. పెద్దల ఆరోగ్య, ఆహార విషయాల్లో మెళకువ అవసరం. మీ ఆలోచనలు, పథకాలు కార్యరూపం దాల్చుతాయి. భాగస్వామిక చర్చలు, సంప్రదింపులకు అనుకూలం. స్త్రీలకు ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. శాస్త్ర రంగాల వారికి పరిశోధనలు, ప్రయోగాలకు మంచి గుర్తింపు లభిస్తుంది.

**వృషభం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహ మార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**మిథునం** : ఎల్ఐసి, పోస్టల్ ఏజెంట్లు, రిప్రజెంటేటివ్లు టార్గెట్లను అధిగమిస్తారు. ఉపాధ్యాయులకు, రిప్రజెం టేటివ్లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం.

**కర్కాటకం** : స్థిరాస్తుల అమ్మకానికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. ఉద్యోగస్తులకు అధికారులతో అప్రమత్తత అవసరం. విద్యార్థులకు మిత్రబృందాలు, వ్యాపకాలు అధికం కాగలవు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కారమవుతాయి. అంతగా పరిచయం లేని వ్యక్తులకు దూరంగా ఉండటం మంచిది.

**సింహం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయంలోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. గృహమార్పు యత్నం అనుకూలిస్తుంది. స్టేషనరీ, ప్రింటింగ్ రంగాల వారికి పురోభివృద్ధి కానవస్తుంది.

**కన్య** : ధనసహాయం చేసే విషయంలో అప్రమత్తత అవసరం. దైవదర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. ఉద్యోగస్తులు ఓర్పు, నేర్పుతో విజయాన్ని సాధించగలరు. మధ్యవర్తిత్వం వహించటం వల్ల మాటపడక తప్పదు. మార్కెటింగ్ రంగాల్లో ఒత్తిడి పెరుగుతుంది. పాత వస్తువుల వల్ల ఇబ్బందులు తలెత్తుతాయి.

**తుల** : నిరుద్యోగులు చేపట్టిన ఉపాధి పథకాల్లో నిలదొక్కుకుంటారు. జీవితభాగస్వామి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సామాన్యం. ప్రముఖుల కలయిక వల్ల ఆశించిన ఫలితం ఉంటుంది. నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్లు, బిల్డర్లకు స్వీయ పర్యవేక్షణ ముఖ్యం.

**వృశ్చికం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం అర్థిస్తారు. ముఖ్యుల రాకపోకలు అధికం అవుతాయి.

**ధనుస్సు** : వృత్తి వ్యాపారులకు అన్నివిధాలా అనుకూలం. కీలకమైన సమస్యలు పరిష్కారం కావటంతో మీలో కొత్త ఉత్సాహం కనిపిస్తుంది. కుటుంబీకుల కోరికలు తీరుస్తారు. చేపట్టిన పనులు ఆశించినంత చురుకుగా సాగవు. భాగస్వామిక చర్చల్లో మీ అభిప్రాయాలకు ఆమోదం లభిస్తుంది. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలు స్వీకరిస్తారు.

**మకరం** : ఒక కార్యం నిమిత్తం ప్రయాణం చేస్తారు. పత్రికా సంస్థలలోని వారికి ఊహించని సమస్య లెదురవుతాయి. దంపతుల మధ్య చిన్న చిన్న కలహాలు, చికాకులు తప్పవు. కోర్టు వ్యవహారాల్లో కొంత పురోగతి కనిపిస్తుంది. డాక్టర్లు అరుదైన చికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. సభలు, సమావేశాల్లో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం** : దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. మీ ఆంతరంగిక విషయాలు గోప్యంగా ఉంచండి. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

**మీనం** : విద్యార్థులు మానసికంగా స్థిమితపడతారు. ప్రవేట్ ఫైనాన్సులో మదుపు, వ్యక్తులకు రుణం ఇవ్వటం క్షేమం కాదు. దంపతులకు ఏ విషయం లోను పొత్తు కుదరదు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

# లలితా సహస్రనామం

## సంకీర్తన



లలితా సహస్రనామ స్తోత్రం వ్యాస ప్రోక్తం కాదు. అది సాక్షాత్తు లలితాదేవి యొక్క అనుగ్రహం చేత ఆమె యొక్క ఆజ్ఞ చేత వశిన్యాది దేవతలు పలికితే ఈ స్తోత్రం ప్రచారం లోకి వచ్చింది. ఈ నామాలని ఎవరు అనుసంధానం చేస్తారో ఎవరు ప్రతిరోజు ఈ లలిత సహస్ర స్తోత్రాన్ని చదువుతూ ఉంటారో వారి యందు నాకు ప్రీతీ కలిగి వారికి సంబంధించిన సమస్త యోగక్షేమాలను తానే స్వయంగా విచారణ చేస్తాను అని అమ్మవారు ఆనాడు ప్రతిన పూనింది. కాబట్టి కలియుగంలో మనకి లలిత సహస్రనామం వంటి సహస్రనామ స్తోత్రం లభించడం కేవలం భగవంతుని యొక్క నిర్హేతుక కృపాకటాక్ష వీక్షణం తప్ప అన్యము కాదు. ఇది తల్లి యొక్క పూర్ణాను గ్రహముగా మనకు అందినటువంటి స్తోత్రం. నామము అంటే పేరు. లలితా సహస్రనామ స్తోత్రము అని ఒక మాట అంటున్నాం.....కానీ బాహ్యంలో అది రహస్య నామా స్తోత్రం అనే విషయాన్ని కాసేపు పక్కన పెట్టండి. లలితా సహస్రనామ స్తోత్రం అని అవసరం అవతుందా!!! ఆవిడ పేరు లలిత అయతే ఆవిడని సహస్రము అంటే అనంతము అని పేరు. అనంతము అంటే లెక్కపెట్టలేనన్ని. సహస్ర శీర్ష వాదనా సహస్రాక్షీ సహస్రపాత్ అంటే ఖచ్చితంగా లెక్కపెట్టడానికి 1000 తలకాయలు ఉన్నది అని కాదు దాని అర్ధం. అనంతమైన తలలు కలిగినది అని. అనంతమైన నామములు ఎందుకు ఉండాలి?? ఒక రూపం ఏర్పడితే ఆ రూపాన్ని గుర్తుపట్టి పిలవడానికి ఒక నామం అవసరం.

**మనసుతో పలకాలి:** భగవంతుడు/భగవతి ఒక సాకారమును దాల్చింది. అది దేవతల అదృష్టం, దేవతల వలన మనం పొందిన అదృ ష్టం. ఒకవేళ అమ్మవారి దగ్గరకు వెళ్లి పేరు పెట్టి అదే పనిగా లలితా.....లలితా.....లలితా..... అన్నామనుకోండి మనకి ఆవిడ గురించి ఏమైనా తెలుస్తుందా!!! తెలియదు. అలా ఒక 1000 సార్లు లలితా.....లలితా.....లలితా..... అంటే ఏమైనా ఉపయోగం ఉంటుందా!!! లేకపోతే అమ్మవారికి కొన్ని పేర్లు చెప్తే ఏమైనా తెలుస్తుందా... అంటే ఇది లౌకికంగా పేర్లు పెట్టి పిలవడం కాదు స్తోత్రము. నామములు గౌనములు. లలితా సహస్రనామ స్తోత్రం చదవడం అంటే లలితా సహస్రనామ స్తోత్రం కొన్నాళ్ళకి నోటికి వచ్చేసి అప్పచెప్పేయడము కాదు. లలితా సహస్రనామ స్తోత్రం చదివేటప్పుడు ఒక్కొక్క నామం చెప్తున్నప్పుడు ఒక్కొక్క గుణం ప్రకాశించినటువంటి కారణం చేత మననస్సును హత్తుకుని నిలబడి పోవాలి.ఎదో ఒక నామం దగ్గర ఒంటి మీద వెంట్రుకలు నిక్కపోడుచుకుని కన్నుల నీరు వచ్చుఇమ్మా!! ఇంత దయ కలిగిన దానివా తల్లీ.....ఇన్ని గుణములా..... ఈ గుణములన్ని మమల్ని అనుగ్రహించడం కోసమని ప్రకాశించినటు వంటి గుణములా....లేకపోతే అసలు గుణముల యొక్క అవసరం అసలు నీకేంటి....నీవు గుణాతీతమైనటువంటి వ్యక్తివి....నీవు అటువంటి తల్లివి. గుణములను ప్రకాశించేటట్టుగా అవసరం ఇచ్చారు. పిల్లాడికి అజ్ఞానం లేకపోతే, మన్నిచేటటువంటి గుణం అమ్మదెలా ప్రకాశిస్తుంది. పిల్లాడికి అజ్ఞానం ఉంది కాబట్టే అమ్మ దగ్గర దయా అనే గుణం ప్రకాశించింది. పిల్లవాడి దగ్గర అవిద్య ఉందికాబట్టి అమ్మవారు వాడ్ని జ్ఞానమంతుడ్ని చేయగలిగి నటువంటి ఔదార్యము, అటువంటి శక్తి అమ్మవారి యందు ప్రకాశించింది.



## పండుగ వాతావరణం లో
# జగనన్న విద్యాకానుక కార్యక్రమం నిర్వహించాలి
### మండల విద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్



కోటఉరట్ల : ఈనెల ఎనిమిదో తేదీన ప్రతీ పాఠశాల లో జగనన్న విద్యాకానుక కార్యక్రమం పండుగవాతావరణంలో నిర్వహించాలని మండలవిద్యాశాఖాధికారి డి.వి.డి.ప్రసాద్ తెలియజేశారు. బుధవారం కోటఉరట్ల మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల ఎనిమిది న జరగబోయే జగనన్న విద్యా కానుక సంబరాలులో ప్రతీ పాఠశాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు పాఠశాలలు పేరెంట్స్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్ లు వాలంటరీ ఆర్గనైజర్లు ని తప్పనిసరి గా ఆహ్వా నించి కార్యక్రమం నిర్వహించాలని అన్ని పాఠశాలలు ప్రధానో పాధ్యాయులకు ఎమ్.ఇ.వో.డి.వి.డి.ప్రసాద్ సూచించారు. ప్రతి విద్యార్థికి బయోమెట్రిక్ ఐరిష్ యంత్రాలద్వారా వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.బయోమెట్రిక్ యంత్రాలలో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే సంబంధిత సిబ్బందికి తెలియజేసి ముందురోజే సిద్ధం చేసుకునే భాద్యత ప్రధానోపాధ్యాయుల దేనన్నారు. కోవిడ్-19 ప్రభుత్వ నిబంధనల నను సరించి ప్రతీ విద్యార్థి రెండు మీటర్లు భౌతికదూరం పాటిస్తూ మాస్కులుతో హాజరు అయ్యేలా ముందురోజే సమాచారం తెలియ జేయాలన్నారు. శానిటైజర్లను అందుబాటులో ఉంచా లన్నారు. ఈ కార్యక్రమం ప్రత్యేక పర్యవేక్షణ కోసం జిల్లా రాష్ట్ర స్థాయి బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తాయని ఏమైనా లోపాలు ఉంటే సంబంధిత సిబ్బంది భాద్యత వహించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కోటఉరట్ల మండలంలో 51 పాఠశాలలు కు గాను 2003 మంది బాలురు 2229 మంది బాలికలు కలిపి మొత్తంగా 4232. మందికి జగనన్న విద్యాకానుక ద్వారా ప్రయోజనం పొందుతారని ఆయన అన్నారు .ప్రతీ విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు స్కూల్ బ్యాగు మూడు జతలు బట్టలు రెండు జతలు బూట్లు అందజేయడం జరుగుతుందన్నారు.

# బలిఘట్టం గ్రామంలో నూతన పశువుల సంత ప్రారంభం
### ఎమ్మెల్యేకు లేగ దూడను బహూకరించిన గవిరెడ్డి స్వామి నాయుడు (బాబులు) పాల్గొన్న సన్యాసి పాత్రుడు



ఎమ్మెల్యేకు లేగదూడ బహూకరిస్తున్న గవిరెడ్డి స్వామి నాయుడు

నర్సీపట్నం : జిల్లాలోని ఎక్కడ లేని విధంగా నర్సీపట్నంలో మరొక పశువుల సంత ప్రారంభించారు. మున్సిపాలిటీ పరిధి లోని బలిఘట్టం సబ్ స్టేషన్ వెనుక భాగంలో బుధవారం దీన్ని ప్రారంభించారు. మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సిమెంట్ రోడ్డు కావడంతో అధిక మంది రైతులు వచ్చారు కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల అయ్యన్న పాత్రుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బలిఘట్టం వైఎస్ఆర్సిపి నాయకులు స్వామి నాయుడు గవిరెడ్డి శ్రీనివాసరావు శెట్టి మోహన్ సుర్ల నాయుడు తదితరులు విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు వేములపూడి లో ఉన్న పశువుల సంత రోడ్డు మీద జరగడం తో ప్రజలు చాలా ఇబ్బందులు గురవుతున్నారని రైతులు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని తమ గ్రామానికి చెందిన పలువురు వ్యాపారులు తమ దృష్టికి తెచ్చారని అన్నారు .దీంతో అధికారులు ప్రజా ప్రతినిధులను సంప్రదించి మెయిన్ రోడ్డుకు ఆనుకుని ఉన్న సబ్ స్టేషన్ వెనుక భాగంలో ఏర్పాటు చేశామన్నారు. అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వైయస్సార్ సిపి నాయకులు మామిడి శ్రీను మళ్ళ గణేష్ ఏకా శివ తదితరులు పాల్గొన్నారు

## గుమ్మ పంచాయతీ లో గ్రామాలకు
# రహదారి సౌకర్యం కల్పించాలి
### గుమ్మ గ్రామ ప్రజలు



అనంతగిరి : మండలం లో గుమ్మ పంచాయతీలో గల , గుమ్మ గ్రామస్తులకు రహదారి సౌకర్యం లేదు గ్రామానికి చేరుకొవలంటే తీవ్ర కష్టాలు పడాల్సిందే అని గ్రామస్తులు తెలిపారు గ్రామస్తుల వివరాల మేరకు ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పంచాయతీ కార్యాలయం మొదలగు భవనాలు పూర్తిగా శిధిలమై స్లాబ్ పెచ్చులు రాలుతున్నాయని తెలిపారు అయితే అంగన్వాడి కేంద్రం లోనే పంచాయితీ కార్యాలయం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు .

అత్యవసర సమయంలో ఆసుపత్రికి చేరాలంటే మాకు రహదారి సౌకర్యం సక్రమంగా లేనందున ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు తెలిపారు తక్షణమే అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని అలాగే శిధిలమైన ప్రభుత్వ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మించాలని అధికారులకు స్థానిక గ్రామప్రజలు కోరుకున్నారు.

## గృహ నిర్మాణ స్కీం కోసం
# డీడీలు కట్టిన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించాలి
### గంటా నూకరాజు



భీమునిపట్నం : ఏ పీ టిడ్కో, పి.ఎమ్.ఏ.వై. గృహ నిర్మాణ స్కీం కోసం లబ్ధిదారులు డీడీలు కట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రభుత్వం గాని, అధికారులు గాని స్పష్టమైన వైఖరి ఇవ్వకుండా లబ్ధిదారులను ఆందోళనకు గురిచేస్తున్నారని భీమిలి జోన్ టిడిపి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో గత ప్రభుత్వ హయంలో పేదప్రజల సొంతింటి కల నెరవేర్చేవిధంగా టాటా హౌసింగ్ సంస్థ ద్వారా నిర్మాణాలు చేపట్టారని, మూడు రకాల ఇండ్ల కోసం లబ్ధిదారులు కమిషనర్, జి.వి.ఎమ్.సి., విశాఖపట్నం పేరుమీద డీడీలు కూడా కట్టారని అన్నారు. లబ్ధిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా రాజకీయ పార్టీలకతీతంగా అధికారుల సమక్షంలో జరిగిందని, లబ్ధిదారుల ఎంపికలో నాటి ప్రభుత్వ పెద్దల జోక్యం లేకుండా పారదర్శకంగా జరిగిందని అన్నారు. కానీ గత రెండురోజుల క్రితం జి.వి.ఎమ్.సి. కమిషనర్ ఇచ్చిన ప్రకటన పేదప్రజలు ముఖ్యంగా డీడీలు కట్టిన లబ్ధిదారుల గుండెల్ని చిదిమేసే విధంగా ఉందని అన్నారు. గతంలో డీడీలు కట్టిన లబ్ధిదారుల పేర్లు అన్నీ రద్దయ్యాయని, డబ్బులు తిరిగి లబ్ధిదారులకు ఇచ్చేస్తామని, ఇల్లు కావాలనుకునే వారు కొత్తగా దరఖాస్తు పెట్టుకోవాలని చెప్పిన మాటలు బాదేస్తున్నాయని అన్నారు. భీమిలి జోన్ భీమిలి, తగరపువలస కలిపి 282 మంది డీడీలు కట్టారని, లబ్ధిదారుల ఎంపిక విధానం అధికారుల సమక్షంలో జరిగిం దని, కానీ అదే అధికారులు ఇప్పుడు డీడీలు రద్దు చేస్తామని చెప్పడం సరైన నిర్ణయం కాదని అన్నారు. ఐ ఏ.ఎస్. స్థాయి అధికారులు ఈవిధంగా ప్రకటిస్తే ఎలా అని గంటా నూకరాజు ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమ్మేళనంతో చేపట్టిన హౌసింగ్ ను గతంలో డీడీలు కట్టిన లబ్ధిదారులకు కేటాయించాలని లేనిపక్షంలో లబ్ధిదారుల తరపున ఏ పోరాటానికైనా తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉంటుందని గంటా నూకరాజు అన్నారు.

## నోట్లు, నాణేలు సేకరించడములో
# గంగాధర్‌కు సాటి ఎవ్వరూ రారు
### చలామణిలోకి కొత్త ఇరవై రూపాయల నాణేలు





పరవాడ : ఇటీవల దేశములోని నాణాలను ముద్రించే నోయిడా, ముంబై, కోల్కత్తా ముద్రణాలయాలు చలామణిలోకి కొత్త ఇరవై రూపాయల నాణేలను విడుదల చేసాయి .చూడడానికి ప్రత్యేక ఆకర్షణలో వీటిని రూపొందించారు. ఈ నాణెము 12 అంచులతో రూపొందిం చబడింది. నికెల్, జింక్, కాపర్ లోహాలతో వీటిని తయారుచెదము జరిగింది .నాణెము పై అశోక చిహ్నముతో పాటు సత్యమేవజయతే అని ముద్రించబడి వుంది. ఆహార ధాన్యాలతో పాటు నీటి ప్రాముఖ్యత గురించిన చిత్రాలు నాణెము రెండవ వైపు ముద్రించారు .ఈ ఏడాది మార్చిలో కొత్త ఇరవైనాణెలను ప్రధాని నరేంద్రమోడీ విడుదలచేసినప్పటికీ కరోనా లాక్‌డౌన్ వలన ఇప్పుడు మార్కెట్‌లోకి ముద్రణాలయాలు విడుదల చేశాయి. నాణేలు, నోట్లు సేకరించే పరవాడ కు చెందిన ఉపాధ్యాయుడు కొరుపోలు గంగాధర్ వీటిని సేకరించారు. తొందరలోనే కొత్త ఇరవై నాణేలు అందరికి అందుబాటులోకి రానున్నాయని గంగాధర్ పేర్కొన్నారు.

## మాజీ శాసనసభ్యుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు మృతి
# వ్యక్తిగతంగా తనకెంతో లోటు : కందుల నాగరాజు



విశాఖపట్నం : మచ్చలేని మహా మనిషి, అజాత శత్రువు, మాజీ శాసనసభ్యుడు ద్రోణంరాజు శ్రీనివాసరావు మృతి వ్యక్తిగతంగా తనకెంతో లోటని కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ చిన్న వయస్సులో శివైక్యం చెందటం బాధాకరమన్నారు.తనకు ద్రోణంరాజు కుటుంబంతో దాదాపు నాలుగు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. ద్రోణంరాజు జీవించి నంతకాలం ప్రజల మధ్యలోనే ఉన్నారని,బడుగు బలహీన వర్గాల వారికీ ఎంతో చేరువగా ఉన్నారని కొనియాడారు. విశాఖ నగరాభివృద్ధికి ఎంతో పాటుపడ్డారన్నారు. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ కు ద్రోణంరాజు శ్రీనివాస్ పేరుపెట్టాలని కందుల నాగరాజు కోరారు.నగరంలో ద్రోణంరాజు విగ్రహాలను కూడా ప్రతిష్టించాలని కందుల కోరారు.ద్రోణంరాజు పవిత్రాత్మకు శాంతికలగాలని, కుటుంబసభ్యులకు కందుల ప్రగాఢసానుభూతి తెలిపారు.

## బీజేపీ కార్యాలయంలో
# ఓబిసి విస్తృత స్థాయి నాయకులు కార్యకర్తల సమావేశం



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విశాఖపట్నం, అరకు, పార్లమెంట్ జిల్లాల ఓబిసి విస్తృత స్థాయి నాయకులు కార్యకర్తల సమావేశం జరిగింది. ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.వి.రమణ అధ్యక్షతన, విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు ఎం.రవీంద్ర సమక్షంలో జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు బిట్ర వెంకట శివన్నారాయణ విచ్చేసారు. ఈ సందర్భంగా బిట్ర వెంకట శివనారాయణ మాట్లాడుతూ గతంలో మన రాష్ట్రంలో బీసీ కార్పొరేషన్ ద్వారా అన్ని బీసీ కులాలకు న్యాయం జరిగేదని, కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలను విభజించు పాలించు అనే విధంగా కులానికి ఒక్క కార్పొరేషన్ ఏర్పాటు చేసి బీసీలలో అనైక్యతను పెంచుతున్నారని అన్నారు. విశాఖపట్నంలో 65 శాతం బీసీ వర్గానికి చెందిన వారున్నారని, వారందరిని సంఘటితపరిచి భారతీయ జనతా పార్టీ 2024 లో అధికారంలోకి వచ్చే దిశగా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి ఉమ్మిడి సుజాత, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గ కన్వీనర్ కొప్పల రామ్ కుమార్, పల్లి శ్రీనివాసులు నాయుడు, సూర్యారావు తదితర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సరుగుడు బస్సు సర్వీసు పునరుద్ధరించడంపై హర్షం
### డిపో మేనేజర్‌కు కృతజ్ఞతలు చెప్పిన చమ్మచింత వైసిపి యూత్ లీడర్ సందీప్



సరుగుడు బస్సు

నాతవరం : సరుగుడుకు ఆర్టీసి బస్సును పునరుద్దరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సరుగుడుకి ఆర్టీసీ బస్సు లేకపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ విషయాన్ని చమ్మచింత గ్రామానికి చెందిన వైసిపి యూత్ లీడర్ వై.సందీప్ ఆర్టీసీ డిపో మేనేజర్ సిహెచ్.సూర్యపవన్‌కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సానుకూలంగా స్పందించి మేనేజర్ హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు బుధవారం నుండి సరుగుడుకి బస్సు సర్వీసును ప్రారంభించారు. దీంతో సందీప్ మేనేజర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా చమ్మచింత, ఆర్.కొత్తూరు, సరుగుడు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ బస్సు ప్రారంభానికి కృషి చేసిన సందీప్‌ను అభినందించారు.

# గ్రామ వలంటీర్ల నియామకం నోటిఫికేషన్ విడుదల

దేవరాపల్లి : మండలంలోని వివిధ గ్రామాల కు సంబంధించి గ్రామ వలంటర్ 4వ నోటిఫికేషన్ ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి బుధవారం విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, రైవాడ ఎస్ సి అభ్యర్థి పురుషుడు, దేవరాపల్లి బిసి అభ్యర్థుల నుంచి పురుషులు, నాగయ్యపేట బిసి- డి కేటగిరికి సంబంధించిన మహిళ, కొత్త పెంట,ములకలపల్లి సచివాలయానికి సంబంధించి బిసి-డి పురుష అభ్యర్థుల నుంచి ఈ ఏడాది మొదటి నెలకు 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఈనెల 12వ తేదీ వరకు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవచ్చని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 13వ తేదీన ఇంటర్వ్యూ లు నిర్వహిస్తామని, ఎంపిక కాబడిన అభ్యర్థులకు ఈనెల 15వ తేదీన వలంటరీ పోస్టింగ్ నియామకం ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందన్నారు.

పైన తెలిపిన వర్గాల వారీగా ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# పాడి రైతుకి చెక్కు పంపిణీ



చెక్కును అందజేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండలం ఎల్లవరం పంచాయతీ రాజుపేట గ్రామంలో విశాఖ డెయిరీ పాల సొసైటీలో పాలు పోస్తున్న రైతు చిరపరపు రాంబాబు అవు మృతి చెందడంతో పాల సొసైటీ అధ్యక్షులు చినబాబు సొసైటీ సెక్రెటరీ ఆధ్వర్యంలో రైతుకు 25 వేలు రూపాయలు చెక్కును అందించారు.

ఈ సందర్భంగా పాల సొసైటీ అధ్యక్షులు చినబాబు మాట్లాడుతూ విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో...

రైతుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగుతుందని ఆయనన్నారు. రైతుకు చేదోడుగా ఉండేలా విశాఖ డెయిరీ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ ద్వారా చనిపోయిన పశువులకు నగదు అందించడం జరుగుతుందని తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



మాట్లాడుతున్న వైకాపా నేత దేవన్

గాజువాక : అత్యాచారానికి గురైన మైనర్ బాలిక కుటుంబానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి అన్నారు. బుధవారం గాజువాక జీవీఎంసీ 65 వ వార్డు వాంబేకోలనీలో బాధిత కుటుంబాన్ని వైసీపీ నేతలు పరామర్శించి ధైర్యాన్ని కల్పించారు.

ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ, అపరిచితులు, ఇలా ప్రార్థనల పేరుతో వచ్చే ఫాస్టర్లతో జాగ్రత్తగా ఉండా లన్నారు. అలాంటి వారి నమ్మకూడదన్నారు.

ఇలాంటి సంఘటనలు ప్రశాంతంగా ఉన్న ప్రాంతంలో అందరినీ భయపెట్టివిగా ఉండ కుండా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీనివాస్, ఇరోతి గణేష్, జుత్తు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్(డి) కీర్తి చేకూరి



పెద్దాపురం : పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్(డి) కీర్తి చేకూరి, జిల్లా పంచాయతీ అధికారి ఎస్.వి.నాగేశ్వర్ నాయక్, ఆర్డీవో ఎస్.మల్లిబాబుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రీన్ అంబాసిడర్ లతో కేంద్రం యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. చెత్తను ఏవిధంగా సేకరిస్తారు, సేకరిం చిన చెత్తను కేంద్రంలో ఎన్ని రోజులు నిల్వ ఉంచుతారు. అనంతరం తయారయిన ఎరువును ఏవిధంగా ప్యాకింగ్ చేస్తారని,తదితర అంశాలను గ్రీన్ అంబాసిడర్ లను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఈ ప్యాకింగ్ ను మార్కెట్ లో ఏవిధంగా, ఎంతకు అమ్ముతున్నారని, అలాగే కేంద్రంలో ఎంతమంది గ్రీన్ అంబాసిడర్ లు పనిచేస్తున్నారని, వారికి జీతాలు ఏ బడ్జెట్ నుండి చెల్లిస్తారని, ఈ తయారీ కేంద్రం ద్వారా వచ్చే ఆదాయం గురించి పంచాయతీ సెక్రటరీ సెలాట్ రాజును జెసి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రంలో కాళీ ప్రదేశంలో పండిస్తున్న కూరగాయలు, కొబ్బరి చెట్లను సందర్శించి, కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్న పనితీరుపై జెసి సంతృప్తి వెలిబుచ్చి గ్రీన్ అంబాసిడర్ లను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరి, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


# దళిత గిరిజనులుకు ఉచిత విద్యుత్ కొనసాగించాలి

## - పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యాను అందించాలి - సీపీఎం, వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



దేవరాపల్లి : ధళిత గిరిజనులుకు ఉచిత విద్యుత్ కొనసాగించాలని బెస్ట్ ఎవైల్ బుల్ పాఠశాలలు ను కొనసాగించాలని మేరిట్ విద్యార్థులుకు కార్పొరేట్ పాఠశాలలో ఉచిత విద్యానుకొనసాగించాలి డిమాండ్ చేస్తు వ్యవసాయకార్మికసంఘం గిరిజన సంఘాలు అద్వర్యం లో విశాఖపట్నం జిల్లా దేవరాపల్లి మండలం లోని వాలాబు పంచాయతీ లో గిరిజనులు పెద్ద ఎత్తున బుధవారం విద్యుత్ బిల్లులనుపట్టుకోని నిర్సన తెలిపారు. అనంతరం వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వెంకన్న, గిరిజన సంఘం నాన్ షేడ్యూల్డ్ ఏరియా జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజు మాట్లాడుతూ, ధళిత గిరిజనులకు ఉచిత విద్యుత్తు ఇస్తామని చెప్పి నేడు సబ్బసీడి కి ప్రభుత్వ మంగళం పాడుతుందని తెలిపారు. నాడు రాజశేఖరరెడ్డి ప్రభుత్వం ఆధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్ పైల్ సంతకం చేసి ధళతులకు గిరిజనులుకు ఉచిత కరంట్ ఇస్తే అయిన పేరుతో అధికారంలోకి వచ్చిన తనయుడు జగన్ మోహన్ రెడ్డి మాటతప్పుతున్నారని తెలిపారు. కేంధ్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యుత్ సంస్కరణలు ముసాయిదా చట్టంలో మార్పులలో బాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ కు కోత విదిస్తుంధని తెలిపారు కరోనా వైరస్ వలన ధళిత గిరిజనులు కు కూలీలు కు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇటువంటి వంటి పరిస్థితి లో సబ్బసీడి ఎత్తివేయడం వలన వేలాది రూపాయలు విద్యుత్ బిల్లులు వస్తూన్నాయని తెలిపారు. ఉచితం విద్యుత్ ఎవరి దయాదాక్షిణ్యాలుతో ఇచ్చింది కాదని ఇరవై ఎళ్ళనాడు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు ప్రపంచ బ్యాంకు విధానాలుకు అనుగుణంగా విద్యుత్ చార్జీలు పెంచితే దానికి వ్యతిరేంఖంగా ప్రజలు పోరాడి హైదరాబాద్ బషీర్ బాదు కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని వారి త్యాగఫలితమే నేడు రైతులకు గిరిజనులు కు ధళతులు ఉచిత విద్యుత్ సబ్బసీడి ఇస్తున్నారని దీన్ని నేటి ప్రభుత్వం నిర్వీరియం చేస్తుందని దీనికి తగిన మూల్యం చెల్లించక తప్పదని తెలిపారు. వెంటనే ప్రభుత్వ పునపరిశీన చేసుకోని ఉచివిద్యుత్తు కొనసాగించాలని పేదవిద్యార్థులుకు కార్పొరేట్ పాఠశాలలో విద్యానుకొనసాగించాలి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బి.టి. దోర, పి. అప్పలరాజు, డి. దాసు, బి. చంటి, సిహెచ్ చంద్రరావు, కె. సుదర్శన్, కె. రాము, బి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐవిఎల్ శాస్త్రి ఇక లేరు



విశాఖపట్నం : మహానగర విశాఖ ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసులు సంగీతజనకులం వ్యవస్థాపకులు ఇంద్రగంటి వెంకట లక్ష్మణ శాస్త్రి ఈ ఉదయం ఐదు గంటలకు ఎన్ హెచ్ 5 గ్రీన్ పార్క్ దరి వారి స్వగృహంలో తుది శ్వాస విడిచి శివైక్యం చెందారు వీరికి 94 సంవత్సరాలు వీరికి నలుగురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు వీరి కుటుంబమంతా పేరొందిన సంగీత కళాకారులుగా స్థిరపడ్డారు వీరి మరణ వార్త విని విశాఖ నగరానికి చెందిన ఆధ్యాత్మికవేత్తలు వారి శిష్యులు పలు ఆధ్యాత్మిక సంస్థల సంగీత సంస్థల సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు వీరి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి సంగీత సేవలను కొనియాడి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు ఐ వి ఎన్ శాస్త్రి విశాఖ నగరానికి చెందిన పలు సంగీత సంస్థల అభివృద్ధికి కీలక పాత్ర పోషించారు ముఖ్యంగా కళాభారతి కి అనుసంధానంగా ఉన్న శ్రీ త్యాగరాజ ఆరాధన ట్రస్ట్ కి గౌరవ కార్యదర్శి గా విశేషమైన సేవలందించారు లెక్కకు మించి ఉన్నత శ్రేణి పురస్కారాలను సన్మానాలను పొందారు కర్ణాటక సంగీతంలో చక్కని ప్రాధాన్యతను పొందినటువంటి వీరి శిష్యులు చాలామంది జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో సంగీత జనకులం ఉప శాఖలను ప్రారంభించి కర్ణాటక సంగీత పై వేలాది మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు.

జ్ఞానపురం స్మశానవాటికలో హిందూ సాంప్రదాయ ప్రకారం వారి కుమారుడు ఇంద్రగంటి కాళీ ప్రసాద్ అంత్యక్రియలు నిర్వహించారు వీరి మృతి కర్ణాటక సంగీత ప్రపంచానికి తీరనిలోటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు

# ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి



చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నాతవరం : ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంఆ ఉంటారని నాతవరం ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు సూచించారు. మండలంలో చిన గొలుగొండపేటలో మనం మన పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తడి పొడి చెత్తల సేకరణకు పంచాయతీ ఆధ్వర్యంలో డస్ట్‌బిన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ మన ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరి చేరకుండా చూసుకోవచ్చునన్నారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

## వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకంగా

# సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష




పెద్దాపురం : వ్యవసాయ సంస్కరణలకు వ్యతిరేకంగా, వ్యవసాయ బోర్లకు విద్యుత్ మీటర్లు పెట్టడానికి నిరసనగా మోడీ అవలంభిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు నిరసనగా సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో పెద్దాపురం మెయిన్ రోడ్ ఆంజనేయస్వామి గుడి సెంటర్లో నిరసన దీక్ష చేశారు. ఈ నిరసన దీక్ష కు ముఖ్యఅతిదిగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దువ్వా శేషబాబ్జి పాల్గొని ప్రసంగించారు. నూతన వ్యవసాయ విధానంతో కేంద్ర ప్రభుత్వం రైతుల మెడకు ఉరితాడు పేనేసిందని అన్నారు. ఎక్కడైనా అమ్ముకోవచ్చంటూ రైతులను కార్పొరేట్ ల కబంధహస్తాలలోకి నెట్టేసిందన్నారు. కేంద్రం లోక్ సభలో మెజారి ఉండి ఆమ్లెదించుకొని, రాజ్యసభలో మెజారిటి లేకపోయినా ఆమోదించకుండానే ఆమ్లెదించేసారంటూ బిల్లును చట్టం చేసేసిందని అన్నారు. రాష్ట్రంలో రోజూ టిడిపి వైసిపిలు ఒకరికొక్కరు విమర్శించుకుంటారని కానీ ఇద్దరూ కలిసి బిజెపికి ఊడిగం చేస్తున్నాయని అన్నారు. జిఎస్టీ తో రాష్ట్రాలకు అన్యాయం చేసి, మరలా ఇప్పుడు రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ చెప్పినట్టు పంట పెట్టుబడి కదా 50 శాతం ఎక్కువ మద్దతు ధర ఇవ్వాలంటే బిజెపి ఎన్నికల మ్యానిపెస్టోలో ఇస్తామని ఒప్పుకున్న వీరు నేను వ్యవసాయ చట్టంలో ఎందుకు చేర్చలేదని ప్రశ్నించారు. ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసే పోరాటంలో ప్రజలందరూ పాల్గోనాలని పిలుపునిచ్చారు.

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కరణం ప్రసాదరావు, పెద్దాపురం సిపిఎం మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు, సిపిఐ సామర్లకోట మండల నాయకులు ఎలిశెట్టి రామదాసు, కృష్ణారావు, సిపిఎం నాయకులు కేదారి నాగు, కంచుమర్తి కాటంరాజు, సిరపురపు శ్రీను, కూనిరెడ్డి అప్పన్న, గడిగట్ల సత్తిబాబు, కరణం శ్రీను, యాసలపు అనంతలక్ష్మీ, రొంగల సుబ్బలక్ష్మీ, ప్రజానాట్యమండలి కళాకారులు దారపురెడ్డి కృష్ణ, ఆర్. వీర్రాజు, డి. సత్యనారాయణ, ఎమ్.రాంబాబు తదితరులు రైతాంగ గీతాలను ఆలపించారు.

# మేజర్‌పోర్టు అథారిటి బిల్లును రద్దు చేయాలి

## సిఐటియు డిమాండ్

విశాఖపట్నం : మేజర్‌పోర్టు అభివృద్ధికి దోహదం చేస్తుందని మేజర్‌పోర్టు అథారిటి బిల్లును స్వాగతిస్తున్నాట్లు విశాఖపోర్టు చైర్మన్ ప్రకటించడం అసమంజసం, అభ్యంతరకరం, ఈ బిల్లు చట్టమైతే కార్మికులుకు మరియు మేజర్ పోర్టులకు మరణశాసనమే. అంతే కాకుండ దేశరక్షణకు, భధ్రతకు ప్రమాదకరమే. ఈ బిల్లును వేంటనే రద్దుచేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నాది. లోక్‌సభలో బిల్లును ప్రైవేశపెడుతూ షిప్పింగ్ మంత్రి మాట్లాడుతూ సర్వీస్ సెక్టర్ నుండి ల్యాడ్‌లార్డ్ పోర్టులు గా మర్చడమే తమప్రభుత్వ ఉద్దేశం అని చేప్పరు. దీనివల్ల పోర్టులు కేవలం అద్దేలు, లీజ్‌లువసూళు చేసుకోవడానికే పరిమితం అవుతాయి, మొత్తం కార్యలపలు, అఫరేషన్స్ ప్రవేటు పరం అవుతాయి. మేజర్‌పోర్టులకు మరింత గరిష్ట ప్రతిపత్తి కల్పించడానికి, సామర్థ్యం పెంచడానికి ప్రైవేట్‌పోర్టులతో పోటీని తట్టుకోవడానికి, అంతర్జాతీయ స్థాయిలో పోర్టులను అభివృద్ధి చేయడానికే బిల్లును తీసుకొస్తున్నట్లు చెప్పారు. దీనికోసమే నిజంగా అయితే పాతచట్టంలోనే మార్పులు చేయవచ్చు. అలా గాకుండా కొత్త బిల్లు ఎందుకు తీసుకొచ్చారంటే మేజర్‌పోర్టు లను అప్పనంగా కార్పొరేట్లకు అప్పజెప్పడానికే. చట్టం అయిన వెంటనే అథారిటీలుగా అనం తరం కంపెనీలుగా మార్చిన తర్వాత కార్పొరేట్లకు అప్పజెప్పడానికి పొందుపర్చుకుంది. పోర్టుల ఆస్తులను, విలువైన భూముల్ని అమ్ముకునేం దుకు సెక్షన్ 22, పోర్టుల నిధుల్ని ప్రైవేట్ బ్యాంకుల్లో డిపాజిట్ చేయడానికి వీలుగా సెక్షన్ 42ని, అంతర్జాతీయ ద్రవ్య సంస్థల నుండి అప్పులు తీసుకునేందుకు వీలుగా సెక్షన్ 33లను పొందుపర్చారు. అందుకే బిల్లు చట్టం అయితే మేజర్‌పోర్టులు ప్రవేట్ పరం అవుతాయి, కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదు. జీతభత్యాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్‌కు గ్యారంటీ ఉండదు. అన్నిటికీ మించి వ్యూహాత్మకమైన పోర్టులు కార్పొరేటు, విదేశీకంపెనీల చేతుల్లోకి వెళ్ళితే దేశ రక్షణకు, భద్రతకు ప్రమాదమే. అందుకే ఈ బిల్లును రద్దుచేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఇంత వినాశకరమైన బిల్లును లోక్‌సభలో మన రాష్ట్రం నుండి అధికార వైసిపి, టిడిపి రెండుకూడ మద్దత్తు ఇవ్వడం గర్హనియం. విశాఖ నగరాబి వృద్ధికి, అంధ్రప్రదేశ్ అబివృద్ధికి ప్రతిష్టత్మకమైన విశాఖపోర్టును వినాశనం చేసే బిల్లును బిజేపి ప్రభుత్వం తీసుకువస్తే వ్యేతిరేకిం చాల్సింది పోయి సమర్థించడం రాష్ట్ర ప్రయోజ నలకి ఏరకంగా మేలు చేస్తుందో ప్రజాలకు సమదానం చేప్పలని డిమాండ్ చేస్తు న్నాం. ఈ బిల్లు వచ్చే సమవేశాలలో రాజ్య సభకు వచ్చి నప్పుడు తము చేసిన తప్పులను సరిదిద్దుకోని బిల్లును వ్యతిరేకించాలని పేర్కొన్నారు.

## దళిత మహిళను నమ్మించి మోసగించిన నిందితులకు రిమాండ్

- దిశ మహిళా పి.ఎస్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు

విజయనగరం : తోటపాలెంకు చెందిన ఎస్.సి కులంకు చెందిన ఒకామెను అదే గ్రామానికి చెందిన కాశం భరత్ కుమార్ వివాహం చేసుకుంటానని నమ్మించి ఆమెవద్దనుండి భరత్‌కుమార్ మరియు అతని కుటుంబ సభ్యులు రూ. 4 లక్షలు మరియు 8 తులాల బంగారం తీసుకొన్నారు. వివాహం చేసుకోమని గత రెండు సంవత్సరాల నుండి కాశం భరత్ కుమార్‌ను కోరగా, భరత్ కుమార్ మరియు అతని కుటుంబ సభ్యుతు వివాహం చేసుకోనని నిరాకరించారు. సదరు విషయంపై బాధిత మహిళ తే. 17.09.2020 దిన విజయనగరం దిశ మహిళా పి.ఎస్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు దర్యాప్తు చేపట్టి నిందితులు కాశం భరత్ కుమార్, కాశం మరళీ మరియు ముగ్గురు నిందితులను తే. 21.09.2020 దిన అరెస్టు చేసి జ్యుడిషయల్ రిమాండ్‌కు తరలించారు. నిందితులు ప్రస్తుతంరిమాండ్‌లో ఉన్నారు.

కాగా సదరు కేసులో నిందుతుడైన కాశం మురళీ గంట్యాట గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. రిమాండ్‌లో ఉన్న కాశం మురళీని విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా ఆర్.జె.డి ఉత్తర్వులు జారీచేసినట్లుగా దిశ మహిళా పి.ఎస్ డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# దాతలకు ధన్యవాదములు



సీతమ్మధార : శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమాలకు అభినందనలు తెలుపుతూ కశ్యప్ డిపార్టిమెంట్ స్టోరు సీతమ్మ ధార వారు హిమాలయ సబ్బులు వితరణ చేశారు.మరియు మహాలక్ష్మి స్టేషనరీ పుర్ణా మార్కెట్ వారు అందించిన పేడ్స్ ని జ్ఞానానంద ఆశ్రమం వెంకోజీ పాలెంలో పిల్లలకి అందించటం జరిగిందని శ్రీ శ్రీ సాయి సరిగమప వ్యవస్థాపక అధ్యక్షురాలు హర్షవల్లి ఓ ప్రకటనలో తెలియజేశారు. శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమాలపై నమ్మకం విశ్వాసాన్ని వుంచి దాతృత్వంతో శ్రీ శ్రీ సాయి సరిగమప కార్యక్రమాలకు సహాయ సహకారాలను అందించిన కశ్యప్ డిపార్టిమెంట్ స్టోరు నరసింహ రాజు కి ఇతర సిబ్బందికి...మహాలక్ష్మి స్టేషనరీ చాగంలాల్ రాజ పురోహిత్ కి ఇతర సిబ్బందికి హృదయ పూర్వక ధన్య వాదములు మనసారా తెలుపుతున్నట్లు శ్రీ శ్రీ సాయి సరిగమప అక్క వల్లి తెలియజేశారు.

## నేడు జగన్ అన్నావిద్యా కానుక ప్రారంభం



విజయభాను ప్రతినిధితోఎమ్ఇఒ సునీత

పరవాడ : పరవాడ లో గల జిల్లా పరిషత్ బాలికొన్నత(గర్ల్స హైస్కూల్) పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక కార్యక్రమం ప్రారంభం జరుగుతుందిఅని ఎమ్ ఇ ఒ సునీత తెలిపారు. బుధవారము అమె విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ నేడు పరవాడ గర్ల్స హైస్కూల్ జగన్ అన్న విద్యాదీవెన కార్యక్రమం ప్రారంభం జరుగుతుంది అని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ విచ్చేస్తారు అని అన్నారు. 1 నుండి 8వతరగతి వరుకు గల విద్యా ర్థులకు 3974 యూనిఫారమ్ లు 9నుండి 10వతరగతి విద్యా ర్థులకు 1658 యూని ఫారంలు 6నుండి 10వ తరగతిలో 3886మందికి 41056నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తామని అన్నారు.

# 'నా మాట విను' వృద్ధుల జీవన శైలి పై

## మణిభూషణ్ చిత్రం ప్రారంభం



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్చంద సంస్థ డిజిటల్ వీడియోస్ అండ్ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ,రాబ్ ఫిలింస్ ఇంటర్నేషనల్, టీవీ టూరిజం ఛానల్ అధినేత ప్రముఖ దర్శకుడు, జాతీయు స్థాయి అవార్డు గ్రహీత శ్రీ మణి భూషణ్ రచన, దర్శకత్వం లో సమకాలీన సంఘటనల మేళవింపుతో, వృద్ధుల జీవన శైలి పై తయారుకాబోతున్న చిత్రం 'నా మాట విను' ఈ చిత్రం ముహర్తం షూట్ దసపల్లా హెూటల్ లో హీరో , ప్రొడ్యూసర్ అయినటువంటి ఆదిత్య భూషణ్ పై తొలి క్లాప్ శ్రీ రాఘవేంద్రరావు , ఎం.డి, దసపల్లా గ్రూప్ , విశాఖపట్నం వారి చేతులమీదుగా ప్రారంభం అయినది. శ్రీ నరవ ప్రకాశరావు , వైజాగ్ ఫిలిం సొసైటీ కార్యదర్శి కెమెరా స్విచ్ ఆన్ చేసారు. ఈ సందర్బంగా మణి భూషణ్ మాట్లాడుతూ ...మన సమాజం లో జరుగుతున్న కొన్ని సంఘటనలు ఆధారంగా ఈ కథ తయారు చేశామని ...ప్రతి మనిషి నా మాట విను అనే ధోరణి లో ఒకరి ఇష్టాలను లేదా అభిప్రాయాలను గౌరవించ కుండా ప్రవర్తించడం వలన కలిగే పరిణామాలను , వృద్ధుల పట్ల నేటి యువత , కుటుంబ సభ్యుల నిరాదరణ ను కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నమే ఈ చిత్రమని ...మరో అవార్డు అందుకునే చిత్రాన్ని ఈ రోజు ప్రారంభించడం ఆనందమని ...ఈ చిత్రం లో విశాఖ లోని నూతన కళాకారులను పరిచయడం లో రాబ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ వారి ప్రోత్సాహం, అలాగే ఈ చిత్రానికి స్ట్రీమింగ్ పార్టనర్ అయినటువంటి మై సినిమా హాల్ అప్ వారి సహకారం తో ఈ చిత్రాన్ని త్వరగా పూర్తి చేసి ఈ దసరాకు కానుకగా అందిస్తామని తెలిపారు . రాబోయే రోజుల్లో రాబ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ ద్వారా నిర్మాణం జరుపుకునే చిత్రాలకు స్వచ్చందంగా వచ్చే నూతన నటీనటులు కు అవకాశం ఉందని వివరాలను 9848418582 పొందవచ్చని తెలిపారు.

ముఖ్య అతిధి శ్రీ రాఘవేంద్రరావు గారు మాట్లాడుతూ మణి భూషణ్ ఎన్నో చిత్రాలు దర్శకత్వం వహించి మంచి దర్శకుడుగా పేరు సంపాదించారు. ఈ చిత్రం కూడా వారి మణి హారం లో ఒక మంచి రత్నం ల ఉండిపోతుందని ...సమాజం కోసం ఎవరైతే పని చేస్తారో వారు , ప్రజల గుండెల్లో నిలిచిపోతారని ...అందుకు ఉదాహరణ మణి భూషణ్ అని , ఈ చిత్రం విజయం సాధిస్తుందని టీమ్ కు అభినందనలు తెలియజేశారు.

మరొక అతిధి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ ...చిన్న చిత్రమైన ...పెద్ద సందేశాన్ని అందించే క్రమము లో మణి భూషణ్ గారి చిత్రాలు ప్రభంజనం సృష్టించాయి, అది పర్యాటకమైన , పారిశు ధ్ద్యమైన, పర్యావరణమైన, ప్రేమైన , సేవైన , సంప్రదాయమైన, ఏ రంగమైనా సమకాలీన సంగతులతో చైతన్య పరిచే చిత్రాలను తయారు చేయడం లో వారు విశాఖ చిత్రరంగానికే వారు దార్శనిక మణి ..ఈ చిత్రం ఎన్నో అవార్డులు గెలుచుకుంటుంది అందులో సందేహం లేదు అని అస్సిసులు అందజేశారు. ఈ కార్యక్రమం లోశ్రీ సీత రామ స్వామి, ప్రే .ఎం ప్రసాద్ , నీరజ భూషణ్ , ఇతర చిత్ర బృందం హాజరయ్యారు.

## కొయ్యూరు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్

కొయ్యూరు : విశాఖపట్నం జిల్లా కలెక్టర్ వినయ్‌చంద్ బుధవారం కొయ్యూరు మండలం బాలారం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా గ్రామంలో పర్యటించి సచివాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయంలో రికార్డులు తనిఖీ చేసి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి 2వేల జనాభాకి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలన్నారు. ప్రజలందరూ 545 సర్వీసులను సచివాలయాల ద్వారా వినియోగించుకోవాలన్నారు. ప్రతి పని కూడా సచివాలయంలో చేసుకోవచ్చన్నారు. స్థానిక ప్రజలు గ్రామంలో నెలకొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో ఇసుక కొరత తీర్చే విధంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జనవరి 31 నాటికి రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు పూర్తి చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ఇసుక కొరత కారణంగా నిర్మాణాలు పూర్తి స్థాయిలో జరగలేదని గుర్తించామని, స్థానిక అధికారులకు ప్రభుత్వ భవనాల నిర్మాణాలకి స్థానిక వాగులు, వంకలు నుంచి ఇసుక తరలించుకునే విధంగా ఇసుకకి అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో కూడా త్వరలో ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం కంఠారం గ్రామంలో సచివాలయ పనులపై ఆరా తీశారు. త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదనంతరం కంఠారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లారు. వైద్యాధికారితో మాట్లాడుతూ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.



నిర్మాణంలో ఉన్న సచివాలయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్



మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

ఈ కార్యక్రమంలో పాడేరు ఐటిడిఎ పిఒ వెంకటేశ్వర్, నర్సీపట్నం సబ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, పి ఆర్ ఈఈ కుమార్, ఎడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఒ లీలాప్రసాద్, కొయ్యూరు సిఐ వెంకటరమణ, కొయ్యూరు తహశీల్దార్ తిరుమలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసిబి అధికారులకు చిక్కిన అటవీశాఖాధికారి

- దేవరాపల్లిలో సంచలనం రేపిన అవినీతి కేసు



దేవరాపల్లి : అడవి సంపదను కాపాడాల్సిన అటవీశాఖాధికారే అవినీతికి పాల్పడితే ఇంకా అడవిని రక్షించేదెవరు. అటవీసంపదను భక్షించే వారిని శిక్షించాల్సింది పోయి, తానే శిక్షకు బలైన ఓ అధికారి ఏసిబి అధికారులకు పట్టుబడిన సంఘటన మండల కేంద్రం దేవరాపల్లిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. ఇంటి నిర్మాణం కోసం కలప నరికే వాళ్ళ నుంచి రూ. 10 వేలు లంచం తీసుకోని ఏసీబీ అధికారులకు దొరికిపోయిన తెనుగుపూడి పారెస్ట్ సెక్షన్ అధికారి ఎం. రమేష్ కుమార్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఏసీబీ డి ఎస్ పి కె. రంగరాజు స్థానిక విలేకరులకు తెలిపిన వివరాలిలావున్నాయి. సబ్బవరం కు చెందిన బి. శ్రీను అనే రైతు గత నెల 29 న ఇంటి నిర్మాణం కోసం కలప అవసరమని మండలంలోని సమ్మెద గ్రామానికి వచ్చి కలప నరికించాడు. ఈ విషయం తెలుసుకున్న పారెస్ట్ అధికారి రమేష్ కుమార్ అదే నెల 30 న సంఘటన స్థలానికి వెళ్లి రైతుతో మాట్లాడారు. కేసు వేస్తే లక్ష రూపాయలు కట్టాలని, కేసు లేకుండా సి ఫీజ్ కట్టి తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై డబ్బులు కోసం పదే పదే పారెస్ట్ అధికారి రైతుకు ఫోన్ చేయడంతో రైతు శ్రీను మంగళవారం సాయంత్రం ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీనితో ఏసీబీ అధికారులు పథకం ప్రకారం రైతు నుంచి 10 వేలు లంచం తీసుకుంటుండగా రమేష్ కుమార్ ను పట్టుకున్నారు.



స్థానిక అటవీశాఖాధికారి ఇంటివద్ద విచారణ చేస్తున్న ఏసీబీ అధికారులు

## జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఈబి దాడులు

- స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటు బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.శ్రీదేవీరావు



విజయనగరం : స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంటుబ్యూరో ఆధ్వర్యంలో జిల్లాలో పాచిపెంట, సీతానగరం, విజయనగరం 1 టౌన్, పెదమానాపురం, సాలూరు రూరల్ పోలీసు స్టేషన్ల పరిధిలలో దాడులు నిర్వహించి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ట్రాక్టర్లు, 900 నాటుసారా పాకెట్లు, 16 లీటర్లు నాటానారా, 800 కిలోల పిడిఎస్ బియ్యం స్వాధీనం చేసుకొన్నట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తే.07-10-2020ది బుదవారం నాడు తెలిపారు. విజయనగరంజిల్లా ఎస్పీ బి.రాజకుమారి ఆదేశాలతో ఎస్ఈబి అదనపుఎస్పీ కుమారి ఎన్.శ్రీదేవీరావు ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, స్పైపర్‌టీం, ఎస్.ఈ.బి సిబ్బందితో దాడులు నిర్వహించినట్లుగా ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు. పాచిపెంట పి.ఎస్ పరిధిలో, మోసూరు గ్రామంలో 16 లీటర్లు నాటుసారా, 01 మోటారు సైకిలు స్వాధీనం చేసుకొని, ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. సీతానగరం పి.ఎస్ పరిధిలో, నిడగల్లు గ్రామంలో 200 నాటుసారా పాకెట్లు స్వాధీనం చేసుకొని, ఇద్దరు వ్యక్తులను అదుపులోనికి తీసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. పెదమానాపురం పి.ఎస్ పరిధిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 02 ట్రాక్టర్లును స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు. ఈ దాడుల్లో ఎస్ఈబి అధికారులు, సిబ్బంది, మరియు స్థానిక పోలీసులు పాల్గన్నారని ఎస్ఈబి అదనపు ఎస్పీ కుమారి ఎన్. శ్రీదేవీరావు తెలిపారు.

## వాలంటీర్ల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నాతవరం : నాతవరం మండలంలో గల వివిధ గ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న గ్రామ వాలంటీర్లకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నామని నాతవరం ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు తెలిపారు. ఎంబి.పట్నం 1, గన్నవరం 1, ఎ.బెన్నవరం 1 మొత్తం మూడు వాలంటీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉండాలన్నారు. స్థానికులకు మాత్రమే అవకాశం ఉంటుందన్నారు.

ఈ నెల 11వ తేదీ లోపు దరఖాస్తులు ఆన్ లైన్‌లో చేసుకోవాలన్నారు.

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటిమేషన్, ఇంటర్వ్యూలు నిర్వహించు తేదీలు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకటించడం జరుగు తుందన్నారు.

# జగనన్న 'విద్యా కానుక' వారోత్సవాలు పండుగలా జరుపుకుందాం

- నాడు - నేడు ద్వారా కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- ప్రతి పేద విద్యార్థికి అందుబాటులో ఆంగ్ల విద్యా బోధన
- దేశ చరిత్రలోనే ఏపి విద్యావిధానంలో సమూల మార్పులు
- జగనన్న పాలనలో ప్రజలకు సేవ చేస్తున్నందుకు గర్వంగా ఉంది




### ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు

విశాఖ సిటీ: ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో కార్యక్రమం 'జగనన్న విద్యా కానుక'. అందరికీ చేరువయ్యేలా వారోత్సవాలు నిర్వహించి ఒక పండుగలా జరుపుకుందామని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు నియోజకవర్గ ప్రజలకు పిలుపునిస్తున్నట్లు ఒక ప్రకటన ద్వారా తెలియజేసారు. దేశ చరిత్రలోనే ప్రప్రథమంగా కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దేందుకు అమ్మ ఒడి, నాడు-నేడు తదితర పథకాల ద్వారా చరిత్ర సృష్టించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మరో కార్యక్రమం 'జగనన్న విద్యా కానుక'.

ఈ కార్యక్రమాన్ని నేడు (అక్టోబర్ 8న) ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న సందర్భంగా అత్యంత ఆనందోత్సాహాల నడుమ 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు 7 రోజుల పాటు 'జగనన్న విద్యా కానుక' వారోత్సవాలు పండుగలా జరపాలని ప్రతి పేద విద్యార్థికి కూడా ఇంగ్లీషు విద్యతో పాటు యూనిఫారమ్, బుక్స్, బూట్లు, బ్యాగ్‌తో పాటు అవసరమైన అనేక వస్తువులను అందించే ఈ మంచి కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ పరిధిలో గల వార్డు అధ్యక్షులు, కార్పొరేటర్ అభ్యర్థులు, మహిళలు, సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొని వైస్సార్ ఆసరా వారోత్సవాలు వలే జగనన్న 'విద్యా కానుక' వారోత్సవాలు కూడా విజయవంతం చేసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపే విధంగా కోవిడ్ నిబంధనలు విధిగా పాటిస్తూ వారోత్సవాలను నిర్వహించడంలో అందరూ భాగస్వామ్యం ఉండాలని కె కె రాజు పిలుపునిచ్చారు.

భారత దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ విద్యావిధానంలో సములమార్పులు తీసుకువచ్చిన ఘనత సి.యం. జగన్‌మోహన్‌రెడ్డికే చెందుతుందని, ఇంతటి మహెూన్నతమైన సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రజలకు సేవ చేయడంలో భాగస్వామిని అయినందుకు గర్వంగా ఉందని కేకే రాజు తెలియజేశారు.





తిరుపతి పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బల్లి దుర్గాప్రసాద్‌రావు బల్లి సరళమ్మల కుమారుడు బల్లి కళ్యాణ చక్రవర్తి మరియు వారి కుటుంబ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

# పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దు

### - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన



విశాఖపట్నం :- పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యం వహించ వద్దని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన హితవుపలికారు. బుధవారం క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా ఆమె రెండు, మూడు జోన్ల లోని ప్రాంతాలైన ఆర్.కె. బీచ్ రోడ్డు, కలక్టర్ ఆఫీసు, జగదాంబ, మున్సిపల్ స్టేడియం, డైమండ్ పార్కు తదితర ప్రాంతాలలో పర్యటించి పలు సూచనలు చేసారు. కాలువలు పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువలలో, చెత్త వెస్తే జరిమానా విధించాలన్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రత పై శ్రద్ధ వహించాలని కోరారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందు వలన కలువల యు.జి.డి. కనక్షన్లు పొంగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబందిత జోనల్ కమిషనర్లు, శానిటరీ సూపెర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ నియమాలతో దసరా ఉత్సవాలు..

విజయవాడ : కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విజయవాడ కనకదుర్గ గుడిలో దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో సురేష్‌బాబు తెలిపారు. మూలా నక్షత్రం రోజు ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు వెల్లడించారు. ఈసారి దసరా ఉత్సవాలకు రూ.4కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు బడ్జెట్ కేటాయించినట్లు పేర్కొన్నారు. లడ్డూ ప్రసాదం మాత్రమే అందుబాటులో ఉంటుందని, ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకున్నవారికే దర్శన సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.

ఈ మేరకు దుర్గగుడిలో దసరా నవరాత్రులు ఆహ్వాన పత్రికను దుర్గగుడి పాలకమండలి సభ్యులు, తదితరులు ఆవిష్కరించారు.



## కేంద్రమంత్రిని కలిసిన విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ: కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఆర్‌కే సింగ్‌ను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ నేత విజయసాయి రెడ్డి బుధవారం కలిశారు. రాయలసీమ కరువు నివారణ పథకం, వైయస్సార్ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాయలసీమ కరువు నివారణ పథకానికి ఎలక్ట్రికల్ మెకానికల్ కాంపోనెంట్ కింద రూ. 12,012 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వైయస్సార్ పల్నాడు కరువు నివారణ ప్రాజెక్టు ఎలక్ట్రో మెకానికల్ కాంపోనెంట్ కింద రూ.3,008 రూపాయలు రుణంగా ఇవ్వాలని కూడా విజయసాయి రెడ్డి విన్నవించారు. ఈ రెండు ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇచ్చి పీఎఫ్‌సీ, ఆర్ఈసీలు రుణం అందించేందుకు ఆదేశాలు ఇవ్వాలని విజయసాయి రెడ్డి ఆర్‌కే సింగ్‌ను కోరారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా నందు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రీజనల్ మేనేజర్లు

విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా, విశాఖపట్నం రీజనల్ మేనేజర్ గా వై.వి.ఎస్.కోటేశ్వర రావు డిప్యూటీ రీజనల్ మేనేజర్ గా యు. బాబుజీ రావు నియమితులయ్యారు. అలాగే నూతనంగా ఏర్పాటు చేసిన రాజమహేంద్రవరం రీజియన్‌కు రీజనల్ మేనేజర్ గా ఎమ్ వివిఎస్ సుధాకర్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ గా టి.శేషు కుమార్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రీజనల్ మేనేజర్లు వై.వి.ఎస్. కోటేశ్వర రావు మరియ ఎమ్ వివిఎస్ సుధాకర్ గార్లు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగం, విశాఖ జిల్లాలో ఉన్న 45 బ్రాంచిలు విశాఖపట్నం రీజియన్ పరిధిలోకి మరియు తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న 47 బ్రాంచీలు రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలోకి వస్తాయని అన్నారు. మరింత మెరుగైన బ్యాంకిగ్ సేవలు అందిస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.



Regional Manager : Rajahmundry
Mr. M.V.S.Sudhakar



Regional Manager : Visakhapatnam
Mr. Y.V.S.Koteswara Rao

# సమసమాజ స్థాపన నవరత్నాలతో సాకారం

### వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాదరెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్రంలో అసమానతలు రూపుమాపి సమసమాజ స్థాపన నవరత్నాలతో సాకారం అవుతోందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం ఏయూ సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ (సిఎస్ఎస్ఇఐపి) 'నవరత్న వెల్ఫేర్ స్కీమ్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్-మార్చింగ్ టువర్డ్స్ ఇంక్లూజివ్ డెవలప్‌మెంట్' అంశంపై నిర్వహించిన వెబినార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద రెడ్డి మాట్లాడుతూ పెన్షన్ల పెంపు, పేదలకు ఇళ్లస్థలాలు అందించడం, రైతు భరోసా, జలయజ్ఞం, మద్య నిశేధం, జగనన్న అమ్మఒడి, వైఎస్ఆర్ ఆసరా, చేయూత, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలు పేదలను ఉన్నతంగా తీర్చిదిద్దడాని, వారిని సామాజికంగా బలోపేతం చేయడానికి ఎంతగానో ఉపకరిస్తున్నాయని వివరించారు. తండ్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, మరిన్ని పథకాలను వై.ఎస్ జగన్ మోహన రెడ్డి అందిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి నేడు ప్రవేశ పెట్టిన ప్రతీ సంక్షేమ పథకం దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. విద్యా రంగంలో చేపడుతున్న సంస్క రణలు, ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తున్న విధానం, నిధులు అందిస్తూ ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరు ఎంతో హర్ష దాయకమన్నారు. ఈ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రజల మోముల్లో చిరునవ్వులు పూయిస్తున్నాయన్నారు. ఏపి స్టేట్ లిక్కర్ ప్రొహిబిషన్ అవేర్‌నెస్ కమిటి చైర్మన్ వి.రెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో మద్య నిశేధంపై చైతన్యం తీసుకు రావడానికి ఈ కమిటీని 2019లో ఏర్పాటు చేసారన్నారు. ఆంధ్రమెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.వి సుధాకర్ మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ పేదలకు ఉపయుక్తంగా నిలుస్తున్న విధానాన్ని వివరించారు. డిఆర్‌డిఏ ప్రాజక్ట్ డైరెకటర్ వి.విశ్వేస్వర రావు, సిఎస్ఎస్ఇఐపి సంచాలకులు ఆచార్య పి.సుబ్బారావు తదితరులు ప్రసంగించారు.



సదస్సునుద్దేశించి ప్రసంగిస్తున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి

# సచివాలయ సేవలు ప్రజలకు అందేందుకు పాలనా కార్యదర్శుల పాత్ర కీలకం

### - జివిఎంసి కమిషనర్ డా. జి.సృజన

విశాఖపట్నం : వార్డు సచివాలయ కార్యదర్శుల(అడ్మిన్) విధులలో అలసత్వం వహించరాదని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన స్పష్టం చేసారు. బుధవారం ఆమె వి యంఆర్ డి ఏ చిల్డ్రన్ ఎరీనా థియేటర్లో వార్డు(అడ్మిన్) సెక్రటరీలతో సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వార్డు సచివాలయాల వ్యవస్థ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని, ఆయన ఆశయ సాధనకు మనవంతు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా వార్డు సెక్రటరీలకి రెండు బాధ్యతలు ఉంటాయన్నారు. మీరు క్రమశిక్షణతో పనిచేయాలన్నారు. ప్రతీ రోజూ హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్, డైరీ విధిగా రాయాలన్నారు. పలు సచివాలయాలలో కార్యదర్శులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. చాలా వార్డులలో సేవల దరఖాస్తులు పెండింగులో ఉండడాన్ని గమనించి, వెంటనే వాటిపై వెంటనే చర్య తీసుకోవాలన్నారు. సచివాలయాలలో బిల్లు కడుతున్నప్పుడు సొంత బ్యాంకు ఖాతా ఏ.టి.యం. కార్డులను ఉపయోగించరాదని అన్నారు. ముఖ్యంగా రేషన్ కార్డు, ఫించన్, ఇల్లు లేని వారికి ఇళ్ళు మొదలైన సేవలను మనం ప్రజలకు అందించిననాడు మనల్ని ప్రజలు గుర్తించుకుంటారని అన్నారు. అనంతరం, ఒకటవ జోనల్ కమిషనర్ రాము మాట్లాడుతూ చాలామంది సరిగా సమయానికి విధులకు రావడం లేదని ఇకపై అలా జరగకూడదని అన్నారు. 2వ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగంలో చేరి ఒక సంవత్సరం పూర్తి అయిందని ఇంకా మీరు విద్యార్థి దశలో లేరని మీకున్న వనరులతోనే వ్యవస్థను నడపాలని, మీ సర్వీసుతో ప్రజలకు భరోసా కల్పించాలన్నారు. మూడవ జోనల్ కమిషనర్ బి. సన్యాసినాయుడు మాట్లాడుతూ మొదట అడ్మిన్లు సబ్జెక్టు నేర్చుకోవాలని, ముఖ్యమంత్రి మంచి ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను స్థాపించారని లక్షా 50వేల కుటుంబాలకు ఆయువు పోసారన్నారు.

దీనిని మనం నిర్వీర్యం చేయకూడదని హితవు పలికారు. 5వ జోనల్ కమిషనర్ శ్రీధర్ మాట్లాడుతూ సెలవు అనేది మీ ప్రాథమిక హక్కు కాదని ప్రత్యేక కారణం, ముందస్తు అనుమతి లేకుండా సెలవు పెట్టకూడదని మనం ప్రజలతో మమేకమై ఉన్నామని, వారికి సర్వీస్ ఎంత బాగా చేస్తే అంత పేరు వస్తుందన్నారు. 6వ జోనల్ కమిషనర్ రమణ మాట్లాడుతూ ప్రజలకు పుట్టినప్పటి నుండి చనిపోయేదాకా ఏదో ఒక సర్వీసును ఇస్తున్నామన్నారు. ఇష్టంతో పనిచేస్తే కష్టం అనేదే ఉండదని అన్నారు. సరిగా విధులు నిర్వహించని కారణంగా 47మంది వార్డు సెక్రటరీలకు మెమోలు జారీ చేస్తే, ఐదు మంది మాత్రమే సమాధానం ఇచ్చారని అన్నారు. అనకాపల్లి జోనల్ కమిషనర్ మూర్తి మాట్లాడుతూ, రెవెన్యూ సెక్రటరీలు మా వద్ద బాగానే పనిచేస్తున్నందువలన ఈ ఆర్థిక సంవత్సరం 50 లక్షలు అదనంగా రెవెన్యూ వసూలు చేయగలిగామన్నారు. భీమిలి జోనల్ కమిషనర్ గోవిందరావు మాట్లాడుతూ మీకు రెండు నెలల వ్యవధిలోనే ఉద్యోగాలు వచ్చాయని, మీకు ఇచ్చిన గుర్తింపు ఎవ్వరికీ దక్కదని, అందువలన అందరూ శ్రద్ధతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్(రెవెన్యూ) ఎం.వి.డి.ఫణిరాం, జోనల్ కమిషనర్లు, రెవెన్యూ ఆఫీసర్లు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, టేక్స్ కలక్టర్లు, వార్డు సచివాలయ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com